

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV
STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా





సంపుటి - 06 | సంచిక 298 | ఎడిటర్ : బరిగెల శివ | గురువారం 25, సెప్టెంబర్ 2025 | పేజీలు 8 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పజాజ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్




డాక్టర్ బరిగెల శివ
జై భీమ్ సంస్థల ఫౌండర్, ఛైర్మన్





# దేశం తాకట్టు పాలవుతోంది ?

హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)

దేశాన్ని విచ్ఛిన్నం చేస్తూ దేశభక్తితో దైవభక్తితో పోలుస్తుండడం ఎంతటి పాపమో దేశాన్ని పాలిస్తున్న పాలకులకు ఎందుకు తోయడం లేదంటూ డాక్టర్ బరిగెల శివ తనదైన శైలిలో విరుచుకుపడ్డారు.దేవుళ్ళ పేరు మీద దాడులు చేస్తూ దైవభక్తిని అంటగట్టడం ఎంతటి దుర్మార్గమో దేశ ప్రజలు గమనించాలన్నారు. విద్యా పరిజ్ఞానానికి కేంద్రంగా నిలవాల్సిన భారతదేశం వివిధ రకాల విభిన్న సంస్కృతులతో విచ్ఛిన్నమైపోతూ దేశంలో విపరీతమైన దాడులను ప్రేరేపిస్తుందన్నారు. దేశం నిండా అప్పులు పెట్టుకొని దేశాన్ని అభివృద్ధి పరుస్తున్నామని కేంద్ర ప్రభుత్వ పాలకులు నకిలీ పలుకులు పలుకుతుండడం దేశ గౌరవాన్ని తాకట్టు పెట్టినట్టుగా ఉందన్నారు.మేధావులకు నిలయంగా ఉన్న భారతదేశం మతాలకు, అప్పులకు, కేంద్ర బిందువుగా నిలిచిపోవడాన్నీ తీవ్రంగా తప్పుపట్టారు.పార్లమెంటు సమావేశాలలో ఒక్కొక్క రాష్ట్రపు ఎంపీలు దేశంలో జరుగుతున్న భయంకరమైన సమస్యలను, సన్నివేశాలను, తలెత్తబడుతున్న సందర్భాలను వివరిస్తుండడాన్ని పరిశీలిస్తుంటే దేశంలో కొత్త రాజకీయపు పోకడలు ఎక్కువైపోతున్నాయన్నారు. చట్టాలంటే భయంలేదు న్యాయస్థానాలు అంటే గౌరవం లేకుండా పోతుందన్నారు.భూ సంస్కరణల చట్టాలను పూర్తిగా నాశనం చేస్తూ అధాని నిర్వహించబోతున్న వ్యాపారం కోసం ఒక గ్రామం మొత్తం రైతులను క్రూరంగా హింస పెడుతూ 1100 ఎకరాలను బలవంతంగా లాక్కుంటుండడం దానితోపాటు 10,000 కు పైగా చెట్లు నరికి వేస్తుండడం ఎంతటి దుర్మార్గమో పాలకులకే తెలియాలన్నారు.రైతుల భూములను బలవంతంగా లాక్కోవడం కోసం బహిరంగ సమావేశం ఏర్పాటు చేసి గొడవ చేయకుండా నోరు మూసుకొని మీ భూములను అధానికి ఇచ్చేయండి లేదంటే దేశద్రోహం కేసులు పెట్టి లోపల వేసేస్తాం అని పోలీస్ అధికారులు మైకులు పట్టుకొని

- మిగతా 2లో..

అప్పుల దేశం ఆదర్శవంతం అంటున్నారు

సర్వం నాశనమైపోవడాన్ని సంతోషిస్తున్నారు

దేవుడి పేరు మీద దాడులు చేస్తూ ప్రాణాలు తీస్తూ దైవభక్తి అంటున్నారు

ఏ మతంలో ఏ గ్రంథంలో ఉంది పక్క మతస్తుల ప్రాణాలు తీయమని

భారత రాజ్యాంగంలో హిందూ ధర్మం ప్రస్తావనే లేదు

దేశ ప్రజలు హిందూ సంస్కృతిని గౌరవిస్తున్నారు హిందువులు ప్రజలను చంపుతున్నారు

మనవాదుల దాడులతో అల్లాడుతున్న దేశం

దేశాన్ని దోచుకుని పారిపోయిన వాల్లలో ఒక్కరు ముస్లిం లేరు

చెడ్డీల లొల్లిలు ఒకవైపు మతాల లొల్లిలు మరోవైపు దేశాన్ని కుల్లబొడుతున్నాయి

వేలకోట్ల రూపాయలు విదేశీ పర్యటనలకే కేటాయిస్తున్న ప్రధానమంత్రి

డాక్టర్ బరిగెల శివ





## తెలంగాణ రైసింగ్ కోర్ అర్బన్ సిటీని గ్లోబల్ సిటీగా, సమగ్ర ప్రణాళికలతో అభివృద్ధి చేయాలి : సీ.ఎం, ఏ.రేవంత్ రెడ్డి

తెలంగాణ రైజింగ్ కోర్ అర్బన్ సిటీ ఏరియాను గ్లోబల్ సిటీకి చిరునామాగా సమగ్రమైన ప్రణాళికతో అభివృద్ధి చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు. మానవ జీవన ప్రమాణాలకు కొలమానమైన విద్య, వైద్యం, రోడ్డు రవాణా, ప్రజల ఆరోగ్యాన్ని కాపాడే పారిశుద్ధ్యానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని అన్ని విభాగాల ఉన్నతాధికారులకు దిశానిర్దేశం చేశారు.

- జై భీమ్ న్యూస్, హైదరాబాద్

4

## బతుకమ్మ కుంట ప్రారంభోత్సవ ఏర్పాట్లు పరిశీలన

జై భీమ్ న్యూస్
హైదరాబాద్



బతుకమ్మ కుంట ప్రారంభోత్సవ ఏర్పాట్లను బుధవారం నగర మేయర్ గద్వాల విజయలక్ష్మి తో కలిసి పరిశీలించిన హైడ్రా కమిషనర్ ఏ.వీ రంగనాథ్. చిత్రంలో ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట్ కూడా ఉన్నారు.

## ప్రేమ పేరుతో మైనర్ బాలికపై దారుణం

నిందితుడికి జీవిత ఖైదు, రూ.70 వేల జరిమానా

వివరాలు 6లో



# దేశం తాకట్టు పాలవుతుంది?

మొదటి పేజీ తరువాయి

నేరుగా రైతులను బెదిరిస్తున్నారన్నారు. అదేవిధంగా షేర్ మార్కెట్లలో ఆధాని షేర్ ఒక్క రోజుకే 66 వేల కోట్ల రూపాయల లాభాలు దక్కడం వెనకాల నరేంద్ర మోడీ సహకారం ఉందని కేవలం అధాని వ్యాపారాలకి ప్రధాని సహకారం తోడవుతూ లక్షల కోట్ల రూపాయల రుణాలను మాఫీ చేస్తూ దేశ సంపదను దోచిపెడుతుండడం దేశ ప్రజలకు అప్పుల పాలుచేస్తూ దేశంలోని అప్పుల భారాన్ని ఆదర్శవంతంగా ప్రకటించుకుంటున్నారన్నారు. 67సంవత్సరాలలో 14 మంది ప్రధాన మంత్రులు కలిసి 56 లక్షల కోట్ల అప్పు చేస్తే(1947-2014)కేవలం ఎనిమిది ఏళ్లలో మోడీ చేసిన అప్పులు 114 లక్షల కోట్లకు చేరుకోగా 2023 నుండి2025 వరకు మరో 96 లక్షల కోట్ల అప్పు చేసినాడు అన్నారు.దేశ సంపదను దోచుకుని పారిపోయిన వాల్లలో బిజెపి పార్టీకి చెందిన వ్యాపారస్తూ లేనన్నారు.2017 నుండి 2025 వరకు ప్రతి కుటుంబానికి అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తున్నామంటే 15 వేల రూపాయల జీఎస్టీని పన్నుల రూపంలో తీసుకున్న కేంద్ర ప్రభుత్వం నేడు జీఎస్టీ మినహాయిస్తున్నామని ప్రజలను నమ్మించడం ఎంతటి భయంకరమైన మోసమో ఇంతకాలం వసూలు చేసిన పన్నులు ఏం చేశారు దేశ ప్రజలకు తెలుపాలన్నారు.పన్నుల భారాన్ని భరిస్తున్న దేశ ప్రజలను హీనంగా చూస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దేశ ప్రజలకు భేషరతుగా క్షమాపణలు చెప్పాలన్నారు.అప్పులు తీసుకొని ఎగ్గొడుతున్నది ముమ్మాటికి ధనవంతులేనని అలాంటి వాళ్లను శిక్షించాల్సిన కేంద్ర ప్రభుత్వం చట్టాలు న్యాయస్థానాలు పదును తగ్గించి పనిచేస్తున్నాయన్నారు.సాధారణ ప్రజలపై పన్నుల భారన్ని మోపి వాటిని వసూళ్లు చేయడం కోసం ఉక్కు పాదంమోపె ప్రభుత్వాలు పేద ప్రజల పాలిట శాపంగా మారారన్నారు.పేదవాడు ఆకలితో ఆహారపదార్థాలను దొంగిలిస్తే అతనికి చావు ఎదురవుతుందని అదే ఓ ధనవంతుడు బ్యాంకులను దోపిడీ చేసి పన్నులు చెల్లించకుండా టోకరా వేస్తే మాత్రం అతన్ని ఎవ్వరూ ముట్టుకోవడం లేదన్నారు.దేశ పరిస్థితిని ఇంతటి హీన స్థితిలోనికి దిగజారుస్తున్న రాజకీయ నాయకులను దేశవ్యాప్తంగా పసిగట్టి ఓడించాలన్నారు.తప్పుడు ఓట్లతో రాజ్యాధికారం పొందుకొని ప్రజా తీర్పు మాకే అనుకూలం అంటూ గొప్పగా ప్రకటించుకోవడం చూస్తుంటే దేశవ్యాప్తంగా ఏ వ్యవస్థను సరిగా పనిచేయనివ్వకుండా ప్రభుత్వాలు పూర్తిగా అడ్డు తగులుతూ రాజకీయ ఆధిపత్యాన్ని చాలాయిస్తూ, శాసిస్తూ, ప్రభుత్వ యంత్రాంగాలను తీవ్ర స్థాయిలో నిర్వీర్యం చేస్తున్నారన్నారు.చివరకు దేశ సంస్కృతిని కూడా వ్యాపారానికి వాడుకునే పెద్ద మనుషులు లేకపోలేదన్నారు.ఇప్పటిదాకా కుంభకోణాలు చేసి దేశం విడిపోయిన వాళ్లలో ఒక్క ముస్లిం కూడా లేదని కానీ కొంతమంది మూర?శిఖామనులు ఈ దేశానికి హాని ముస్లింలతోనే అంటూ గుండెలు బాదుకుంటున్నారన్నారు.దేశంలో ఆరు శాతం కలిగిన సంపన్నులు దేశ సంపదను పూర్తిగా శాసిస్తూ కొల్లగొడుతున్నారన్నారు.రాజకీయ పదవులతో అడ్డగోలుగా రాజ్యాధికారం సంపాదించుకొని సాధారణ ప్రజల మనుగడను తీవ్రస్థాయిలో ప్రమాదంలోనికి నెట్టివేస్తున్న కేంద్ర రాష్ట్ర పాలకులు వాల్ల ఉనికిని పూర్తిగా కోల్పోతుండడమే కాకుండా ఈ దేశ రాష్ట్రాల్లో ప్రభుత్వాలు పాలిస్తున్నాయా మతోన్మాదులు పాలిస్తున్నారా చెడ్డి గ్యాంగ్ పాలిస్తుందా టోపీవాళలు పాలిస్తున్నారా ఎటూ అంతు చిక్కడం లేదన్నారు.పేద ప్రజలను మద్యానికి మాదక ద్రవ్యాలకు బానిసలను చేసి ప్రశ్నించకుండా చదువుకోకుండా నిరంతరం రోడ్లపై పిచ్చి వాళ్ళలా తిరిగే విధంగా దేశ సంస్కృతిని తయారు చేస్తున్న మనవాద సంస్కృతిని ఇలాగే కొనసాగిస్తే దేశ పరిస్థితి ఏంటని తీవ్రమైన బాధ వ్యక్తం చేశారు.రాజకీయాలను శాసించాలంటే వయస్సుతో పనిలేదు,పలుకుబడితో పనిలేదు,పైసా సంపదతో పనిలేదు,రాజకీయ పార్టీల నాయకులతో పనిలేదు గాని కేవలం ఎన్నికల సంస్థలను చేతుల్లోనికి తీసుకొని రాజ్యాధికారాన్ని సంపాదిస్తే చాలు అన్ని రకాల ఆధిపత్యాలను కబంధహస్తాల్లోనికి తీసుకోవచ్చని పన్నాగాలు పన్నుతున్న ప్రభుత్వాలను దేశ ప్రజలు లోతైన స్థాయిలో గమనిస్తూ అప్రమత్తం అవ్వాలన్నారు.కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న పాలనను అన్ని రాష్ట్రాలు కొనసాగించడం ప్రజల జీవన విధానానికి ప్రజల మనుగడకు కొండంత భారాన్ని తెచ్చిపెడుతుందన్నారు.అధికారులను పనిచేయనివ్వరు.....వ్యవస్థలను పనిచేయనివ్వరు.... ప్రజలకు కాస్తంత న్యాయం జరిగే కాడ మాత్రం పూర్తిగా అడ్డుపడుతూ ఆత్మగౌరవం చంపుకొని చలాయిస్తున్నారన్నారు.ఒక నాయకుడు తప్పు చేస్తే పార్టీలు శిక్షించాలి అదే పార్టీలు తప్పు చేస్తే న్యాయస్థానాలు తప్పకుండా శిక్షించాలన్నారు.న్యాయస్థానాలను లెక్కచేయలని ప్రభుత్వాలు త్వరలో కూలిపోబోతున్నాయని దాని వైపు ప్రజలందరూ ఐక్యమత్యంతో మెదులుకోవాలన్నారు.దేశాన్ని పట్టి పీడిస్తున్న దరిద్రపు దాడులను అంతరించడం కోసం ప్రజలంతా ఏకాగ్రతతో ఆలోచించాలన్నారు.భారతదేశం అప్పులకు తాకట్టు పడకముందే జాగ్రత్త పడండని మేల్కొల్పారు.

# దసరా ఉత్సవాలు మన ఆధ్యాత్మిక, సాంస్కృతిక సంప్రదాయాల పునరుజ్జీవనానికి ప్రతీక





**మడికొండ రామలీల మైదానంలో అంగరంగ వైభవంగా జరగబోయే దసరా ఉత్సవాల ఏర్పాట్లు**

**భక్తిశ్రద్ధలతో పాటు సాంస్కృతిక వైభవం నిండిన వాతావరణంలో జరిగేలా ప్రభుత్వ యంత్రాంగం, ప్రజా ప్రతినిధులు, స్థానికులు సమన్వయంతో కృషి చేయాలి**

**దసరా ఉత్సవాల స్థలాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించి కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే నాగరాజు**

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

కాజీపేట మండల పరిధిలోని మడికొండ అయోధ్యపురం రోడ్డులో గల మెట్టుగుట్ట రామలింగేశ్వర స్వామి దేవస్థానం సంబంధించిన రామలీల మైదానంలో అంగరంగ వైభవంగా జరగబోయే బతుకమ్మ, దసరా ఉత్సవాల ఏర్పాట్లలో భాగంగా మైదానాన్ని శుభ్రపరిచే కార్యక్రమానికి శ్రీకారం చుట్టుతూ కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించిన గౌరవ వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ.. "దసరా ఉత్సవాలు మన ఆధ్యాత్మిక, సాంస్కృతిక సంప్రదాయాల పునరుజ్జీవనానికి ప్రతీక. ప్రజలంతా సక్రమంగా పాల్గొనేలా విద్యుత్, నీరు, పారిశుధ్యం, భద్రత, పార్కింగ్, ట్రాఫిక్ సదుపాయాలు సమగ్రంగా ఉండేలా చర్యలు తీసుకుంటాం. ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో పాటు సాంస్కృతిక వైభవం నిండిన వాతావరణంలో జరిగేలా ప్రభుత్వ యంత్రాంగం, ప్రజా ప్రతినిధులు, స్థానికులు సమన్వయంతో కృషి చేయాలన్న ఎమ్మెల్యే నాగరాజు. "దసరా ఉత్సవాలు ప్రతి ఇంటికీ పండుగ వాతావరణాన్ని తీసుకొస్తాయి. సమాజంలో ఐకమత్యం, సత్సంకల్పం, ధర్మం కోసం పోరాడిన శ్రీరాముని మహోన్నతతను గుర్తుచేస్తాయి. భద్రతా బందోబస్తు వరకు అన్ని అంశాలను పక్కాగా చూసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రజా భాగస్వామ్యం లేకుండా ఏ కార్యక్రమం విజయవంతం కాదని అందరూ గుర్తించాలి. కాబట్టి స్థానికులు, సన్నాహక కమిటీ సభ్యులు, అధికారులు కలిసి పనిచేస్తే ఈ ఏడాది దసరా ఉత్సవాలు చారిత్రాత్మకంగా నిలుస్తాయి" అని వివరించారు. ఈ సందర్భంగా ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రూ.234 కోట్ల విలువైన పీడీఎస్ బియ్యం స్వాధీనం

**మండలిలో మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడి**

**అమరావతి,సెప్టెంబర్24(జై భీమ్ న్యూస్):**

పౌరసరఫరాల వ్యవస్థలో లోపాలను సరిదిద్దేందుకు చర్యలు తీసుకుంటున్నామని మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. పీడీఎస్ బియ్యం అక్రమ రవాణాను నిరోధించడంపై శాసన మండలిలో ప్రశ్నోత్తరాల సమయంలో పలువురు ప్రశ్నలకు మంత్రి సమాధానం ఇచ్చారు. ఎమ్మెల్సీల ప్రశ్నలకు మంత్రి సమాధానమిచ్చారు. కూటమి ప్రభుత్వం వచ్చాక రూ.234 కోట్ల విలువైన పీడీఎస్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు- తెలిపారు. కాకినాడ పోర్టులో 3, విశాఖలో 3, నెల్లూరులో ఒక చెక్‌పోస్టు ఏర్పాటు- చేసి పర్యవేక్షిస్తున్నామన్నారు. 5.65 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యాన్ని ఏడాదిలోనే స్వాధీనం చేసుకున్నట్లు- వివరించారు. -కై-కలూరు ఎంఎల్ఎస్ పాయింట్ నుంచి రూ.5.45 కోట్ల విలువైన బియ్యాన్ని పక్కదారి పట్టించారన్నారు. రెండు రోజుల్లో ఈ అంశంపై ప్రభుత్వానికి నివేదిక ఇచ్చి క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని తెలిపారు.

# బిజెపి క్రమంగా బలపడుతోంది

**అన్ని ఎన్నికల్లోనూ విజయం సాధిస్తాం - జూబ్లీహిల్స్ ఎన్నికల్లోనూ మనదే విజయం**

**పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు**

**హైదరాబాద్,సెప్టెంబర్ 24(జై భీమ్ న్యూస్):**

తెలంగాణలో బీజేపీ క్రమంగా ఎదుగుతోందని, ఒకప్పుడు గ్రామాల్లో ఒకటి రెండు ఓట్లు వచ్చిన చోట ఇప్పుడు వందల సంఖ్యలో ఓట్లు వస్తున్నాయని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు పేర్కొన్నారు. తెలంగాణ ప్రజలు బీజేపీని గుర్తించారని, గెలుపు చూస్తున్నామని తెలిపారు. భవిష్యత్‌లో వచ్చే అన్ని ఎన్నికలను గెలువడంతో పాటు, జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో విజయం సాధించబోతున్నామని భరోసా ఇచ్చారు. మోడీ పాలన, బిజెపి పనితీరు ఇందుకు నిదర్శనమని అన్నారు. రామచందర్ రావు అధ్యక్షతన బీజేపీ ఆఫీస్ బేరర్స్ మొదటి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆయన పలు కీలక అంశాలను ప్రస్తావించారు. ఇందులో భాగంగా.. తెలంగాణ రాష్ట్రం సోనియా గాంధీ ఇచ్చారని కాంగ్రెస్, కేసీఆర్ తెచ్చారని బీఆర్ఎస్ చెబుతున్నాయని.. కానీ, పార్లమెంట్‌లో బిల్లుకు బీజేపీ మద్దతు ఇవ్వడం వల్లే తెలంగాణ వచ్చిందని ఆయన స్పష్టం చేశారు. ఉద్యమ సమయంలో ఆత్మహత్యలకు కాంగ్రెస్ కారణమని ఆరోపించారు. గత పదేళ్లుగా పాలకులు మాటలతో మభ్యపెట్టారని, కాంగ్రెస్ ఇచ్చిన ఏ ఒక్క డిక్లరేషన్ కూడా అమలు కాలేదని విమర్శించారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాలు విద్యా వ్యవస్థను భ్రష్టు పట్టించాయని, గ్రూప్-1 పోస్టులను భర్తీ చేయలేకపోతున్నాయని అన్నారు. అలాగే బీసీలను కాంగ్రెస్ మోసం చేసిందని, అయితే కేంద్రంలో మోడీ ప్రభుత్వం విశ్వకర్మ పథకం తెచ్చిందని తెలిపారు. 42 శాతం రిజర్వేషన్లకు బీజేపీ మద్దతు ఇస్తుందని, జీఓ ఇస్తే తాము కూడా మద్దతు ఇస్తామని హామీ ఇచ్చారు. జీఎస్టీ వల్ల అన్ని వర్గాల ప్రజలకు లాభం చేకూరిందని, నిత్యావసరాలు తక్కువ ధరలకు దొరకడానికి మోడీయే కారణమని చెప్పారు. ఆయుష్మాన్ భారత్, కిసాన్ సమ్మాన్ వంటి కేంద్ర పథకాలు తెలంగాణలో ప్రజలకు చేరడం లేదని ఆరోపించారు. రాష్ట్రానికి 12 లక్షల కోట్ల రూపాయలు వచ్చాయని తెలిపారు. ఇంకా.. గత బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని లోటు- చేసిందని, ఇప్పుడు కాంగ్రెస్ కూడా అదే పని చేస్తుందని విమర్శించారు. ఎరువుల కొరత రాష్ట్ర ప్రభుత్వ పరిపాలనా లోపమేనని అన్నారు. ఆఫీస్ బేరర్లు హైదరాబాద్‌ను వదిలి గ్రామాలకు వెళ్లి పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని, కేంద్రం చేస్తున్న పనులను ప్రజలకు వివరించాలని పిలుపునిచ్చారు. ఇక రాష్ట్రంలోని స్థానిక ఎన్నికలను ఆపొద్దని, వాటిలో బీజేపీ గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కిషన్ రెడ్డి నాయకత్వంలో వంద శాతం బీజేపీ గెలుస్తుందని తెలిపారు. రేవంత్ రెడ్డికి ఆట చేతగాక కిషన్ రెడ్డిపై మాట్లాడుతున్నారని విమర్శించారు.

# యువతలో సమాజ సేవ, జాతీయతే లక్ష్యంగా ఎన్ఎస్ఎస్

**కోడిమాల శ్రీనివాసరావు**




**వరంగల్ జై భీమ్ న్యూస్**

జాతీయ సేవా పథకం (%చీూూ%) ఆవిర్భావ దినోత్సవాన్ని ఏవివి జూనియర్ కళాశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి కోడిమాల శ్రీనివాసరావు ఆధ్వర్యం వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "గాంధీజీ ఆశయాల మేరకు యువత సమాజ సేవ, గ్రామీణాభివృద్ధి ద్వారా జాతి పునర్నిర్మాణంలో కీలక పాత్ర పోషించాలి" అని పేర్కొన్నారు. చదువుకుంటూనే సమాజ సేవ చేయడం ద్వారా విద్యార్థుల వ్యక్తిత్వ వికాసం సాధ్యమవుతుందని ఆయన స్పష్టం చేశారు. ఎన్ఎస్ఎస్ ఆవిర్భావం గురించి ఆయన వివరించారు. 1948 నుంచి 1969 వరకు దాదాపు రెండు దశాబ్దాల కృషి తరువాత అప్పటి కేంద్ర విద్యాశాఖ మంత్రి వి.కే.ఆర్.వి. రావు ఆధ్వర్యంలో, గాంధీజీ శతజయంతి సందర్భంగా సెప్టెంబర్ 24, 1969న ఎన్ఎస్ఎస్ ప్రారంభమైందని చెప్పారు. ప్రారంభంలో 37 విశ్వవిద్యాలయాలలో 40,000 మంది వాలంటీర్లతో మొదలైన ఈ పథకం, ప్రస్తుతం 42 లక్షల మందికి పైగా వాలంటీర్లతో దేశవ్యాప్తంగా విస్తరించింది అని తెలిపారు. ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు సమాజంలో రక్తదానం, పర్యావరణ పరిరక్షణ, చెట్ల పెంపకం, హెచ్ఐవి/ఎయిడ్స్ అవగాహన, మాదకద్రవ్యాల వ్యతిరేక ప్రచారం, "సే నో టు ప్లాస్టిక్", ఓటర్ చైతన్యం, స్వచ్ఛ భారత్ వంటి అనేక కార్యక్రమాల ద్వారా ప్రజల్లో చైతన్యం కలిగిస్తున్నారని శ్రీనివాసరావు వివరించారు. "యువతలో దేశభక్తి, నాయకత్వ లక్షణాలు పెంపొందించడమే కాకుండా, సమాజ శ్రేయస్సు కోసం యూనిఫామ్ లేని సైనికులుగా ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పని చేస్తున్నారు" అని ఆయన గర్వంగా తెలిపారు.

# తెలంగాణ జాగృతిలో చేరికలు

**జై భీమ్ న్యూస్ హైదరాబాద్**







తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత సమక్షంలో తెలంగాణ జాగృతిలో చేరిన రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ అధ్యక్షుడు, కాంగ్రెస్ నాయకుడు పాండురంగా రెడ్డి, బీఎస్పీ మల్కాజిగిరి ఇన్ చార్జి అందుగుల సత్యనారాయణ సహా పలువురు ఉద్యమకారులు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ మనందరం ఆనాడు ఉద్యమంలో పనిచేశాం. రాష్ట్రాన్ని సాధించిన విన్నింగ్ టీమ్ గా నిలిచాం. - ఇప్పుడు మన ముందున్న లక్ష్యం ఒక్కటే సామాజిక తెలంగాణను సాధించుకోవాలి - తెచ్చుకున్న తెలంగాణలో ఉద్యమకారులు, అమరవీరుల కుటుంబాలు బాగుండాలి - యువతరం, ఆడబిడ్డలు అందరూ బాగుండాలి. - ఆత్మగౌరవంతో కూడిన అభివృద్ధి కావాలని ఆలోచన చేస్తున్నాం. - పెట్టుకున్న కొత్త లక్ష్యం కోసం పాత ఉద్యమకారుల పునరేకికరణ జరుగుతోంది. - పాత శక్తులందరం కలిసిన సందర్భంగా మన పవర్ ఏంటన్నది తెలంగాణ సమాజం గమనిస్తది. - ఇలాంటి పునరేకికరణ ద్వారా సమాజానికి మంచి జరుగుతుంది. - పాండురంగారెడ్డి అన్న డెడికేషన్ గురించి తెలంగాణ మొత్తం తెలుసు. - ఆయన మీద ఎన్నో కేసులున్నాయి. ఆయన ఉద్యమంలో కీలకంగా ఉన్నారు. - తమ్ముడు యాదయ్య చనిపోతే పాండురంగారెడ్డి చాలా ఎమోషనల్ అయ్యారు. - హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల్లో ఉద్యమాన్ని ఉవ్వెత్తున ఎగిసిపడేలా చేసిన వ్యక్తి. - అలాంటి తను సామాజిక తెలంగాణ కోసం రావటం చాలా సంతోషం. - ఇలాంటి శక్తులు మనకు ఒక్కో జిల్లాలో యాడ్ అవుతూ ఉన్నారు. - వారందరినీ ఓపెన్ హార్ట్ తో వెల్ కమ్ చేస్తున్నాం. - ఉద్యమకారులు కూడా ఉద్యమకారుల ఫోరమ్ పేరుతో పనిచేసేందుకు ముందుకు వస్తున్నారు. - కళాకారులు కూడా తమ పోరాటానికి మద్దతివ్వాలని కోరుతున్నారు. - ముఖ్యంగా పేదల పక్షాన నిలవటమే జాగృతి ప్రధాన లక్ష్యం. - కుత్బుల్లాపూర్ లో హైడ్రా పేదల ఇళ్లు కూల్చితే మొదట వారికి మద్దతుగా నిలిచింది జాగృతియే.- పేదల పక్షాన పనిచేసే శక్తిగా తెలంగాణ జాగృతి ఎదుగుతుంది. - జాగృతి లో చేరిన వారందరికీ సముచిత స్థానం కల్పిస్తాం.

# వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఇద్దరు ఇన్‌స్పెక్టర్ల బదిలీ



వరంగల్ జై భీమ్ క్రైమ్ న్యూస్

వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఇద్దరు పోలీస్ ఇన్‌స్పెక్టర్లను బదిలీ చేస్తూ కమిషనర్ ఆఫ్ పోలీస్ సన్ ప్రీత్ సింగ్, ఐపీఎస్ ఉత్తర్వులు జారీ చేశారు. ధర్మసాగర్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్గా విధులు నిర్వహిస్తున్న ఏ. ప్రవీణ్‌ను వి.ఆర్. విభాగానికి బదిలీ చేశారు. ప్రస్తుతం సి.సి.ఆర్.బి.లో ఇన్‌స్పెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న కె. శ్రీధర్ రావును ధర్మసాగర్ పోలీస్ స్టేషన్కు బదిలీ చేశారు.

# పదవీ విరమణ చేసిన హెూంగార్డ్‌ను సత్కరించిన సి.పి





జై భీమ్ న్యూస్ వరంగల్

సుదీర్ఘ కాలం వరంగల్ పోలీస్ కమిషనరేట్ లో హెూంగార్డ్ విధులు నిర్వహించి పదవీ విరమణ చేసిన హెూం గార్డ్ రవికుమార్ ను వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ బుధవారం సీ.పీ కార్యాలయములో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఘనంగా సత్కరించి జ్ఞాపికను అందజేశారు. భవిష్యత్ లో ఆరోగ్య పట్ల శ్రద్ధ వహించాలని సి.పి పదవి విరమణ చేసిన హెూం గార్డ్ కు సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ శ్రీనివాస్, ఏసీపీ నాగయ్య, ఆర్.ఐలు చంద్రశేఖర్, శ్రీధర్ పాల్గొన్నారు.

# వనిత టీ స్టాల్ ను ప్రారభించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి

జై భీమ్ న్యూస్ జనగామ

స్టేషన్ ఘనపూర్ మండలం తాటికొండ గ్రామంలో ఏర్పాటు చేసిన వనిత టీ స్టాల్ ప్రారంభోత్సవానికి మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించి, వనిత టీ స్టాల్ ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళలకు ఆర్థిక సావలంబన కల్పించాలనే లక్ష్యంతో అనేక మహిళా సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే ఆలోచనతో ప్రభుత్వం ముందుకు వెళ్తుందని అన్నారు. అందులో భాగంగానే ప్రభుత్వ సంక్షేమ పథకాలన్నీ మహిళల పేరు మీదనే అమలు చేస్తున్నట్లు వెల్లడించారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలోని 7 మండలాల మహిళా సంఘాలకు 7 బస్సులు మంజూరు అయ్యాయని తెలిపారు. అలాగే నియోజకవర్గానికి ఒక పెట్రోల్ బంక్ మంజూరు అయిందని త్వరలోనే మండలానికి ఒక పెట్రోల్ బంక్ ఏర్పాటు చేసే విధంగా ప్రయత్నిస్తానని తెలిపారు. మహిళా సంఘాల ఆధ్వర్యంలో అన్ని గ్రామాలలో వనిత టీ స్టాల్ ను ప్రారంభించాలని సూచించారు. మహిళా సంక్షేమానికి పెద్ద పీట వేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని మహిళలు నిండు మనసుతో ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ లావణ్య శిరీష్ రెడ్డి, ఆర్డీవో, తహసీల్దార్, డి.ఆర్.డి.ఏ అధికారులు, మహిళా సంఘాల ప్రతినిధులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ సంక్షేమ పథకాలు దేశంలో ఎక్కడా లేవు





**పేద ప్రజల సంక్షేమానికి పెద్ద పీటవేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం**
**అవినీతిరహితంగా సంక్షేమ పథకాల అమలు**
**ప్రతిదీ రాజకీయం చేయాలనీ చౌకబారు విమర్శలు చేస్తున్నారు**
**చిల్లర పనులు, చిలిపి చేష్టలతో నియోజకవర్గాన్ని భ్రష్టు పట్టించారు**
**15ఏళ్ళు ఎమ్మెల్యేగా ఉండి ఎం చేశారో ఆత్మవిమర్శ చేసుకోవాలి**
**21నెలలలో 1026కోట్ల అభివృద్ధి నిధులు తీసుకువచ్చా**
**స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టాలి**

జై భీమ్ న్యూస్ జనగామ

15ఏళ్ళు అవినీతి, అక్రమాలతో, చిల్లర పనులు, చిలిపి చేష్టలతో స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గాన్ని భ్రష్టు పట్టించారని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. రఘునాథపల్లి మండల కేంద్రంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణి కార్యక్రమానికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రఘునాథపల్లి మండలానికి సంబందించిన 46 మంది కల్యాణ లక్ష్మి లబ్ధిదారులకు 46 లక్షల 05 వేల 336రూపాయల విలువగల చెక్కులను 32 మంది ముఖ్యమంత్రి సహాయ నిధి లబ్ధిదారులకు 12 లక్షల 51వేల రూపాయల విలువగల చెక్కులను లబ్ధిదారులకు పంపిణి చేశారు. అనంతరం రఘునాథపల్లి మండలం కన్నాయిపల్లి గ్రామం నుండి లోనే శ్రవణ్ కుమార్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన పలువురు బి.ఆర్.ఎస్ పార్టీ కార్యకర్తలకు ఎమ్మెల్యే కడియం శ్రీహరి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ.. 15 ఏళ్ళు ఎమ్మెల్యేగా అధికార పార్టీలో ఉండి నియోజకవర్గ అభివృద్ధికి ఎం చేశారో ఆత్మవిమర్శ చేసుకోవాలని సూచించారు. నియోజకవర్గ అభివృద్ధిని గాలికి వదిలేసి తినుడు, తాగుడు, ఎగురుడు, చిల్లర పనులు, చిలిపి చేష్టలతో, అవినీతి, అక్రమాలతో స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గాన్ని భ్రష్టు పట్టించారాని ఆరోపించారు. పనులు, పదవులు, పథకాలు అమ్ముకొన్న వారు ఈరోజు సిగ్గులేకుండా మాట్లాడుతున్నారని విమర్శించారు. ఎమ్మెల్యే ఎవరూ అంటే తల దించుకునే పరిస్థితి తెచ్చిన వారు పనిలేని, పసలేని చౌకబారు విమర్శలను పట్టించుకోవద్దని అన్నారు. నియోజకవర్గంలో జారిగే అభివృద్ధి పనులు వారి కళ్ళకు కనిపించడం లేదని అన్నారు. 100 పడకల అస్పత్రి నిర్మాణం, ఇంటిగ్రెటెడ్ రెవెన్యూ డివిజనల్ ఆఫీస్ నిర్మాణం, ఘనపూర్ నుండి నవాబ్ పేట కెనాల్ సిసి లైనింగ్, గ్రామాలలో జరుగుతున్న సిసి రోడ్ల నిర్మాణం, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు కనిపించడం లేదని వెల్లడించారు. నియోజకవర్గ అభివృద్ధికి 21 నెలలోనే 1026 కోట్ల అభివృద్ధి నిధులు తీసుకువచ్చానని, ఆ అభివృద్ధి పనుల వివరాలను ప్రజల ముందు పెట్టానని అందులో ఏ ఒక్కటి తప్పని నిరూపించిన దానికి పూర్తి బాధ్యత నాదేనాని తెలిపారు. ఈ 1026 కోట్ల అభివృద్ధి నిధులు కేవలం జనవరి 2024 నుండి ఇప్పటి వరకు మంజూరు అయినవి మాత్రమే నని తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధికి తొడ్పాటు అందిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి అండగా నిలవాల్సిన అవసరం ఉందని అందుకు స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులనే గెలిపించాలని నియోజకవర్గ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమానికి పెద్ద పీట వేస్తుందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని కొనియాడారు. మహిళకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, సన్న బియ్యం పంపిణి, రేషన్ కార్డుల పంపిణి, ఇందిరమ్మ ఇల్లు ఇలా ఒక్కో పథకం ఒక్కో చరిత్రగా నిలుస్తున్నాయని వెల్లడించారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో అవినీతికి ఆస్కారం లేకుండా అత్యంత పారదర్శకంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని అన్నారు. ఆడపిల్లల తల్లిదండ్రులు పెళ్లి చేసిన వెంటనే దరఖాస్తు చేసుకుంటే 3 నెలల్లో చెక్కు అందజేస్తున్నట్లు తెలిపారు. ప్రత్యేక దృష్టితో రఘునాథపల్లి మండలాన్ని అభివృద్ధి చేస్తున్నాని తెలిపారు. అత్యధికంగా 4కోట్ల ఎస్సీపి నిధులతో మండలంలో సిసి రోడ్ల నిర్మాణం చేస్తున్నట్లు పేర్కొన్నారు. నియోజకవర్గంలో ఏ మండలానికి ఇవ్వనన్నికుల సంఘాలు, మహిళా కమ్యూనిటీ భవనాలు రఘునాథపల్లి మండలానికే ఇచ్చానని తెలిపారు. మండలంలో గిరిజన శాఖ నుండి 3 తాండలకు 6.50 కోట్లతో బిటీ రోడ్లు మంజూరు అయ్యాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు,తహసీల్దార్, ఎంపీడివో, ఏవో, ఇతర అధికారులు, మండల ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ ఏసీపీ కార్యాలయంను తనిఖీ చేసిన సీపీ

జై భీమ్ న్యూస్. వరంగల్

పోలీస్ వార్షిక తనిఖీల్లో భాగంగా వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ బుధవారం వరంగల్ డివిజినల్ కార్యాలయంను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఏసీపీ కార్యాలయమునకు చేరుకున్న పోలీస్ కమిషనర్ కు ఏ. ఎస్పీ శుభం పుష్పాగుచ్చాలను అందజేసి స్వాగతం పలకగా సాయుధ పోలీసులు గౌరవ వందనం చేశారు. అనంతరం కార్యాలయ పరిసరాలను పరిశీలించడంతో పాటు ఏసీపీ కార్యాలయంనాకు సంబంధించిన రికార్డులను తనిఖీ చేయడం. తో పాటు ఏసీపి స్థాయిలో డివిజన్ పరిధిలో దర్యాప్తు చేపట్టిన కేసుల వివరాలు, ప్రస్తుత కేసుల స్థితిగతులు, నిందితుల అరెస్ట్, ఎస్.టి,ఎస్.ఎస్పీ కేసుల స్థితి గతులపై సీపీ ఏ.ఎస్పీ ని అడిగి తెలుసుకున్నారు. డివిజన్ పరిధిలో నేరాల నియంత్రణ కోసం తీసుకుంటున్న చర్యలపై సీపీ అరా తీశారు. ఈ తనిఖీల్లో సెంట్రల్ జోన్ డీసీపీ షేక్ సలీమా తో ఏసీపీ కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## వరంగల్ ఏసీపీ కార్యాలయంను తనిఖీ చేసిన సీపీ

జై భీమ్ న్యూస్. వరంగల్

పోలీస్ వార్షిక తనిఖీల్లో భాగంగా వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ బుధవారం వరంగల్ డివిజినల్ కార్యాలయంను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఏసీపీ కార్యాలయమునకు చేరుకున్న పోలీస్ కమిషనర్‌కు ఏ. ఎస్పీ శు భం పుష్పాగుచ్చాలను అందజేసి స్వాగతం పలకగా సాయుధ పోలీసులు గౌరవ వందనం చేశారు. అనంతరం కార్యాలయ పరిసరాలను పరిశీలించడంతో పాటు ఏసీపీ కార్యాలయంనాకు సంబంధించిన రికార్డులను తనిఖీ చేయడం. తో పాటు ఏసీపి స్థాయిలో డివిజన్ పరిధిలో దర్యాప్తు చేపట్టిన కేసుల వివరాలు, ప్రస్తుత కేసుల స్థితిగతులు, నిందితుల అరెస్ట్, ఎస్.టి,ఎస్.ఎస్పీ కేసుల స్థితి గతులపై సీపీ ఏ.ఎస్పీ ని అడిగి తెలుసుకున్నారు. డివిజన్ పరిధిలో నేరాల నియంత్రణ కోసం తీసుకుంటున్న చర్యలపై సీపీ అరా తీశారు. ఈ తనిఖీల్లో సెంట్రల్ జోన్ డీసీపీ షేక్ సలీమా తో ఏసీపీ కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.











# హైదరాబాద్‌లోని ఓ.యూ కాలనీలో వర్షం కారణంగా ప్రభావితమైన ప్రాంతాలను పరిశీలించిన రాష్ట్ర మంత్రులు వివేక్ వెంకటస్వామి, పొన్నం ప్రభాకర్

జై భీమ్ న్యూస్ హైదరాబాద్

హైదరాబాద్ ఓ.యూ కాలనీలో వర్షం కారణంగా ప్రభావితమైన ప్రాంతాలను పరిశీలించిన మంత్రులు సహాయ కార్యక్రమాలు చేపడతామని తెలియజేశారు. ఈ సందర్భనలో మంత్రులు మాట్లాడుతూ లోకల్ రోడ్లన్నింటినీ గ్రామపంచాయతీల ఆధ్వర్యంలో ఉండేలా చూడాలని నిర్ణయించామని తెలిపారు. కానీ గత టీ.ఆర్.ఎస్ ప్రభుత్వంలో డబ్బులు తీసుకుని ఈ పనులను నిర్లక్ష్యం చేశారని విమర్శించారు. ఓ.యూ కాలనీలో స్ట్రాంమ్ వాటర్ డ్రైన్ పనులు తక్షణమే చేపట్టాలని నిర్ణయం తీసుకున్నామని స్పష్టం చేశారు. స్థానికులకు ఉన్న అన్ని ఇబ్బందులను పూర్తిగా పరిష్కరించే చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అక్టోబర్ నెలలో అన్ని పనులు పూర్తి చేస్తామని, ఈ మేరకు జి.హెచ్.ఎం.సి కమిషనర్ అక్టోబర్ 15 లోపు పనులు పూర్తిచేస్తామని హామీ ఇచ్చారని పేర్కొన్నారు. స్థానికులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటుందని మంత్రులు భరోసా ఇచ్చారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE
సమస్యలపై సమరంగా Jai Bheem TV సామాన్యుడి ఆయుధంగా

# తెలంగాణ రైసింగ్ కోర్ అర్బన్ సిటీని గ్లోబల్ సిటీగా, సమగ్ర ప్రణాళికలతో అభివృద్ధి చేయాలి : సీ.ఎం, ఏ.రేవంత్ రెడ్డి

**జై భీమ్ న్యూస్ హైదరాబాద్**

తెలంగాణ రైజింగ్ కోర్ అర్బన్ సిటీ ఏరియాను గ్లోబల్ సిటీకి చిరునామాగా సమగ్రమైన ప్రణాళికతో అభివృద్ధి చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు. మానవ జీవన ప్రమాణాలకు కొలమానమైన విద్య, వైద్యం, రోడ్డు రవాణా, ప్రజల ఆరోగ్యాన్ని కాపాడే పారిశుద్ధ్యానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని అన్ని విభాగాల ఉన్నతాధికారులకు దిశానిర్దేశం చేశారు. నగర విస్తరణలో భాగంగా రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి, వివిధ రాష్ట్రాల నుంచి ప్రజలు గ్రేటర్ సిటీకి లక్షలాది కుటుంబాలు వలస వస్తున్నాయని, పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలను అందించే లక్ష్యంతో ప్రణాళిక రూపొందించాలని చెప్పారు. తెలంగాణ రైజింగ్ కోర్ - అర్బన్ ఏరియా అభివృద్ధికి సంబంధించి వివిధ ప్రతిపాదనలపై ముఖ్యమంత్రి డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో సంబంధిత శాఖలు, విభాగాల ఉన్నతాధికారులతో సమీక్షించారు. హైదరాబాద్‌ను ఉన్నతమైన నగరంగా తీర్చిదిద్దడంతో చేపట్టాల్సిన కార్యక్రమాలు, అమలు చేయాల్సిన ప్రణాళికలను ఈ సందర్భంగా ముఖ్యమంత్రి గారు వివరిస్తూ, అధికారులకు పలు సూచనలు చేశారు. కోర్ అర్బన్ సిటీ అభివృద్ధిలో భాగంగా అందరికీ ప్రాథమిక విద్యను అందించే సంస్కరణలు ముందుగా అమలు చేయాలి. అందుకు జీ.హెచ్.ఎం.సీ, కార్పొరేషన్లు, మున్సిపాలిటీల్లో ఉన్న ప్రభుత్వ ప్రాథమిక, ఉన్నత పాఠశాలలు, కాలేజీలన్నింటినీ గుర్తించాలి. నర్సరీ నుంచి 4 వ తరగతి వరకు, 5 నుంచి 8 వ తరగతి వరకు, 9 నుంచి ఇంటర్ వరకు 3 కేటగిరీలుగా అందరికీ నాణ్యమైన విద్యను అందించాలి. నర్సరీ నుంచి 4 వ తరగతి స్కూళ్లపై ముందుగా ఫోకస్ చేయాలి. ప్రభుత్వ స్థలాలు, ఇటీవల కబ్జాలు, ఆక్రమణల నుంచి విముక్తి పొందిన ప్రభుత్వ భూముల్లో స్కూళ్లకు అధునాతన భవనాలు నిర్మించాలి. పాఠాశాలలకు సంబంధిత ప్రణాళికను విద్యా శాఖ వెంటనే సిద్ధం చేసి అమలు చేయాలి. హైదరాబాద్ నగరానికి క్లీన్ ఇమేజీ తీసుకొచ్చేందుకు అధికారులు నిరంతరం శ్రమించాలి. ప్రజల ఆరోగ్యానికి అత్యంత ప్రాధాన్యతనివ్వాలి. చెత్త సేకరణలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు. క్లీన్ సిటీగా రూపొందించే ప్రణాళికలు అమలు చేసే అధికారులకు ప్రోత్సాహకం ఉంటుంది. కోర్ అర్బన్ సిటీలో ప్రభుత్వ కార్యాలయాలకు సొంత భవనాలు ఉండాలి. వాటికి అవసరమైన స్థలాలు కేటాయించి, ప్రాధాన్య క్రమంలో భవనాలు నిర్మించే ప్రణాళిక తయారు చేయాలి. సచివాలయంతో పాటు నగరంలోని ప్రభుత్వ కార్యాలయాలు,



పాఠశాలలు, కాలేజీలన్నీ పునరుత్పాదక విద్యుత్తును మాత్రమే వినియోగించాలి. వెంటనే కార్యాలయాలపై సోలార్ విద్యుత్తు ప్లాంట్లను అమర్చాలి. నాలాలు, కుంటలు, చెరువుల పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యమివ్వాలి. నిరుపయోగంగా ఉన్న ప్రభుత్వ భూములను కాపాడేందుకు డిజిటల్ ల్యాండ్ డేటాబేస్ విధానం అమలు చేయాలి. నగరంలో ట్రాఫిక్ నియంత్రణ సమర్థంగా జరిగేందుకు అధునాతన సిగ్నలింగ్ వ్యవస్థను ఏర్పాటు చేయాలి. నగరంలో ఉన్న అన్ని జంక్షన్లను కమాండ్ కంట్రోల్ సెంటర్‌తో అనుసంధానం చేయాలి. గూగుల్ సహకారంతో ట్రాఫిక్ ఇబ్బందులను అధిగమించే ప్రణాళిక పోలీసు విభాగం వెంటనే అమలు చేయాలి. కోర్ అర్బన్ సిటీలో మున్సిపల్, పోలీస్, విద్యుత్, జలమండలి విభాగాల యూనిట్లు, వాటిని పర్యవేక్షించే అధికారుల పరిధి ఒకేతీరుగా ఉండాలి. నగరంలో డ్రైనేజీ, మ్యాన్‌హోల్స్ క్లీనింగ్ కోసం రోబోటిక్ యంత్రాలను వాడాలి. జూబ్లీహిల్స్ మహాప్రస్థానం తరహాలో మూసీ పరివాహకంలో ఉన్న అంబర్‌పేట్ స్మశాన వాటికను అధునాతనంగా అభివృద్ధి చేయాలి. హుస్సేన్ సాగర్ చుట్టూ నెక్లెస్ రోడ్, ఇందిరా పార్క్, సంజీవయ్య పార్క్ ప్రాంతాన్ని అత్యంత అద్భుతంగా తీర్చిదిద్దాలి. ప్రపంచ స్థాయి పర్యాటక కేంద్రంగా హుస్సేన్ సాగర్ 2.0 ను అన్ని హంగులతో అభివృద్ధి చేయాలి. స్కై వాక్, సైకిల్ ట్రాక్‌తో పాటు మల్టీ లెవల్ పార్కింగ్‌ను, పర్యాటకులను ఆకట్టుకునే నిర్మాణాలు చేపట్టాలి. కోర్ అర్బన్ సిటీలో ఉన్న పార్కులన్నింటినీ పిల్లలను ఆకట్టుకునేలా, ఆహ్లాదంగా ఉండేలా అభివృద్ధి చేయాలి. వీధి వ్యాపారుల కోసం ప్రత్యేక వెండింగ్ జోన్స్‌ను ఏర్పాటు చేయాలి. బహుళ అంతస్తుల భవనాల్లో ఫైర్ సేఫ్టీ అంశాలపై అత్యంత పకడ్బందీ వ్యవస్థ ఉండాలి. వీధి దీపాలకు సోలార్ విద్యుత్ వినియోగం, కొత్తగా పునరుద్ధరిస్తున్న చెరువుల వద్ద పైలట్ ప్రాజెక్టుగా సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు అంశాన్ని పరిశీలించాలి. డ్రగ్ ఫ్రీ సిటీగా తీర్చిదిద్దేందుకు కఠిన చర్యలు అమలు చేయాలి. డ్రగ్స్, గంజాయి సేవించి పట్టుబడితే బాధితులుగా చూడవద్దని, కనీసం పది రోజుల పాటు రీహాబిలిటేషన్ సెంటర్‌లో ఉంచాలి. చర్లపల్లి జైలు ప్రాంగణంలోనే ఈ రీహాబిలిటేషన్ సెంటర్ నిర్మించాలి.. అని ముఖ్యమంత్రి వివరించారు. ఈ సమావేశంలో సీ.ఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి , ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు , డీజీపీ జితేందర్ తో పాటు ఆయా విభాగాల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో కోర్ అర్బన్ సిటీ అభివృద్ధి ప్రణాళికను అయిదు ప్రధాన అంశాలుగా విభజించి, మొత్తం 111 ప్రతిపాదనలను స్పెషల్ సీ.ఎస్ జయేశ్ రంజన్ పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు.

## ఏటీసీ భవన నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలి



**జై భీమ్ న్యూస్ హన్మకొండ**

హనుమకొండ: ములుగు రోడ్డులోని ఐటిఐ ప్రాంగణంలో నిర్మిస్తున్న అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్ (ఏటిసి) భవన నిర్మాణ పనులను త్వరగా పూర్తిచేసి సదుపాయాలను సిద్ధం చేసి ఉంచాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఆదేశించారు. బుధవారం ములుగు రోడ్డు లోని ఐటిఐ ప్రాంగణంలో పురోగతిలో ఉన్న ఏటీసీ భవనం నిర్మాణ పనులను కలెక్టర్ పరిశీలించారు. అదేవిధంగా ఏటీసీకి వెళ్లేందుకు ఉన్న అంతర్గత రహదారిని పరిశీలించారు. భవన నిర్మాణ పనుల పురోగతి, అప్రోచ్ రోడ్డు నిర్మాణం గురించి అధికారులను, నిర్మాణ పనులు చేస్తున్న గుత్తేదారుతో కలెక్టర్ మాట్లాడి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ ఏటీసీ కి సంబంధించిన అన్ని పనులు త్వరగా పూర్తి చేయాలని అన్నారు. అప్రోచ్ రోడ్డును వారం రోజుల్లో పూర్తిచేయాలని గుత్తేదారును ఆదేశించారు. ఏటీసీ ప్రారంభోత్సవానికి అన్ని ఏర్పాట్లను సిద్ధం చేయాలన్నారు. ఈ సందర్భంగా వరంగల్ బాలుర ఐటిఐ ప్రిన్సిపల్ ఎం.చందర్, హనుమకొండ ఐటిఐ ప్రిన్సిపల్ జి. సక్రు, తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ సాంప్రదాయాలకు బతుకమ్మ నిదర్శనం

**అత్యంత ప్రజాదారణ పొందిన సంస్కృతిగా నిలుస్తుంది**
**బతుకమ్మను గౌరవించడం అంటే స్త్రీ జాతిని గౌరవించడమే**
**కేయూ ఇంజినీరింగ్ కళాశాలలో మహిళా సిబ్బంది ఆధ్వర్యంలో బతుకమ్మ పండుగ ఘనంగా నిర్వహణ**
**కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ఎన్ రమణ**



**కేయూ క్యాంపస్ జై భీమ్ న్యూస్:-**

కాకతీయ విశ్వవిద్యాలయం ఇంజినీరింగ్ కళాశాల ప్రాంగణంలో బతుకమ్మ పండుగను మహిళా బోధన బోధనేతర సిబ్బంది ఉత్సాహంగా నిర్వహించారు. తెలంగాణ సాంస్కృతిక సంపదకు ప్రతీకగా నిలిచే ఈ పండుగను సంప్రదాయబద్ధంగా జరిపారు. ఈ కార్యక్రమానికి డా. సి హెచ్. రాధికా కన్వీనర్‌గా, సుజాత కో-కన్వీనర్‌గా వ్యవహరించారు. మహిళా సిబ్బంది అందరూ రంగురంగుల పూలతో అలంకరించిన బతుకమ్మలను సమర్పించి, పాటలు పాడుతూ, నృత్యాలతో పండుగను మరింత ఉత్సాహభరితంగా మార్చారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎన్. రమణ, అసిస్టెంట్ రిజిస్ట్రార్ నేతాజీ, సూపరింటెండెంట్ ప్రభాకర్ పాల్గొని మహిళా సిబ్బందిని అభినందించారు. వారు తెలంగాణ సంస్కృతిని ప్రోత్సహించే ఈ తరహా కార్యక్రమాలు విద్యా సంస్థల్లో నిర్వహించడం అభినందనీయం అని పేర్కొన్నారు. పండుగ అనంతరం ప్రసాదం మరియు సత్తులు అందరికీ పంపిణీ చేయబడింది. సాంప్రదాయ రుచులతో కూడిన ఈ విందు, స్నేహబంధాన్ని, ఐక్యతను ప్రతిబింబించింది. ఈ వేడుక కేయూ ఇంజినీరింగ్ కళాశాల మహిళా సిబ్బంది సమిష్టి కృషికి నిదర్శనంగా నిలిచింది. ఈ కార్యక్రమంలో కె సుమలత , భాగ్యలక్ష్మి, సౌజన్య ,ఎం వాణి,వెన్నల, స్వప్న, శోభారాణి, సూర్యకుమారి, గౌతమి, సంగాల రాధ తదితరులు పాల్గొన్నారు.

## అహ్మదాబాద్ విమాన ప్రమాదంపై న్యాయ విచారణ

**న్యూఢిల్లీ,సెప్టెంబర్24(జై భీమ్ న్యూస్):**

అహ్మదాబాద్‌లో జరిగిన 171 విమాన ప్రమాద ఘటనపై న్యాయ విచారణ జరపాలని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కె. రామ్మోహన్ నాయుడిని ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ పైలట్స్ ఎఫ్ఐపీ డిమాండ్ చేసింది. ఈ మేరకు కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడికి ఎఫ్ఐపీ రాసింది. ఈ లేఖను సోమవారం అంటే.. సెప్టెంబర్ 22వ తేదీన కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడికి రాసింది. కానీ ఈ లేఖ బుధవారం బహిర్గతమైంది. అయితే ఈ ప్రమాదంపై ప్రస్తుతం దర్యాప్తు చేస్తున్న ఎయిర్ క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో (ఏఏఐబీ) వైఖరిపై ఈ సందర్భంగా ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ పైలట్స్ పెదవి విరించింది. ఆ క్రమంలో ఏఏఐబీపై తీవ్ర విమర్శలు గుప్పించింది. ఏఏఐబీ దర్యాప్తు.. విమానయాన రంగంలోని పైలట్ల నైతికతపై ప్రతికూల ప్రభావం చూపు అవకాశం ఉందంటూ ఆందోళన వ్యక్తం చేసింది. అంతేకాదు.. ఈ విచారణలో భాగంగా 171 విమాన ప్రమాదంలో మరణించిన పైలట్ సబర్వాల్ నివాసానికి ఏఏఐబీ అధికారులు ఆగస్ట్ 30వ తేదీన వెళ్లారు. ఆ క్రమంలో కెప్టెన్ సబర్వాల్ తండ్రితో ఏఏఐబీ అధికారులు వ్యవహరించిన తీరుపై ఎఫ్ఐపీ ఆక్షేపించింది.

## ఇందిరమ్మ కాలనీలో ప్రజల ఆవేదన

**రెండు రోజులుగా ఇళ్లలో బంధింపబడిన కాలనీ వాసులు**





**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 49వ డివిజన్‌లోని ఇందిరమ్మ కాలనీ వాసులు రెండు రోజులుగా ఇళ్లలో నుండి బయటకు వెళ్లలేని పరిస్థితి ఎదుర్కొంటున్నారు. కాలనీలో మురుగు నీరు నిల్వలు, రోడ్లపై నీటి కుప్పలు, దుర్వాసన కారణంగా జీవనోపాధి కష్టసాధ్యమైందని వాసులు వాపోతున్నారు. పిల్లలు, వృద్ధులు బయటికి వెళ్లే స్థితి లేక ఇళ్లలోనే బంధించబడ్డామంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఎన్నోసార్లు ఫిర్యాదు చేసినా ప్రజా ప్రతినిధులు, అధికారులు కనీసం స్పందించడంలేదు. ఇదేనా ప్రజా ప్రభుత్వం?" అని వాసులు ప్రశ్నిస్తున్నారు. సమస్య పరిష్కారం కోసం తక్షణ చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కమలాపూర్ లో మహిళల ఆరోగ్యానికి ప్రత్యేక వైద్య శిబిరం

**ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ నాగరాజు**



**హన్మకొండ జిల్లా (కమలాపూర్) జై భీమ్ న్యూస్**

మహిళల ఆరోగ్యం కోసం స్వస్థ నారి సశక్తి పరివార్ అభియాన్ లో భాగంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కమలాపూర్ నందు ప్రత్యేక వైద్య శిబిరాలను ఏర్పాటు చేయడం జరుగుతున్నది. అందులో భాగంగా బుధవారం మహిళలకు ప్రత్యేక వైద్య శిబిరాన్ని నిర్వహించడం జరిగింది. గైనకాలజీ స్పెషలిస్ట్ డాక్టర్ ప్రియదర్శిని 44 మంది మహిళలను పరిశీలించి పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ నాగరాజు మాట్లాడుతూ కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ, కమిషనర్ కుటుంబ సంక్షేమ శాఖ ఆదేశానుసారం హనుమకొండ జిల్లా డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ అప్పయ్య ఆధ్వర్యంలో ఈ ప్రత్యేక వైద్య శిబిరాలను ఏర్పాటు చేయడం జరుగుతున్నది. ప్రతిరోజు ప్రత్యేక వైద్య నిపుణులతో శిబిరాలు జరుగుతాయి కావున మండలంలోని ప్రజలందరూ ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సి హెచ్ సి సూపరింటెండెంట్ డాక్టర్ నరేష్, పి హెచ్ ఎన్, హెల్త్ సూపర్వైజర్లు, ఆశా కార్యకర్తలు మొదలైన వారు పాల్గొన్నారు.

## ఎం.జీ.ఎం ఆసుపత్రిలో ఆక్సిజన్ అందక రెండు నెలల పసికందు మృతి




**జై భీమ్ న్యూస్ వరంగల్**

ఉత్తర తెలంగాణకు పెద్ద దిక్కైన ఎంజీఎం ఆసుపత్రిలో విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో ఆసుపత్రిలోని చిన్న పిల్లల విభాగంలో రెండు నెలల పసికందు మృతి. ములుగు జిల్లా వాజేడు మండలానికి చెందిన రెండు నెలల బాబు మూడు రోజుల క్రితం సబ్బు నీళ్లు నోటిలోకి వెళ్లడంతో ఎంజీఎం ఆసుపత్రికి తరలించిన తల్లిదండ్రులు. విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో చిన్నారికి ఆక్సిజన్ అందక మృతి చెందారని ఆరోపిస్తున్న కుటుంబ సభ్యులు.

# కళాశాల విద్యా నూతన జాయింట్ డైరెక్టర్‌ను మర్యాద పూర్వకంగా కలిసిన పింగిళి కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ బి.చంద్రమౌళి

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

కళాశాల విద్య, తెలంగాణ నూతన జాయింట్ డైరెక్టర్ గా బాధ్యతలను స్వీకరించిన ప్రొఫెసర్ బాల భాస్కర్ ను అట్లాగే కళాశాల విద్య ఏజిఓ (అకాడమిక్ గైడెన్స్ ఆఫీసర్)గా నూతనంగా బాధ్యతలను స్వీకరించిన డా.రాజేంద్ర ప్రసాద్ ను హైదరాబాద్ లోని కళాశాల విద్య కార్యాలయం లో పింగిళి ప్రభుత్వ మహిళా డిగ్రీ అండ్ పీజీ కళాశాల ప్రిన్సిపాల్ లెఫ్టినెంట్ ప్రొఫెసర్ బి.చంద్రమౌళి మర్యాద పూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేసి శాలువా, పుష్ప గుచ్ఛం అందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ కళాశాలలో జరుగుతున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాలను జాయింట్ డైరెక్టర్, ఏజి ఓ లకు వివరించి కళాశాల అభివృద్ధికి సహాయ సహకారాలు అందించాలని విన్నవించి కళాశాలకు ఆహ్వానించగా వారు సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ప్రిన్సిపాల్ ప్రసాదరావు పాల్గొన్నారు.



# ఖరీఫ్ సీజన్ కు సంబంధించి ధాన్యం కొనుగోలుకు అన్నీ ఏర్పాట్లు సిద్ధం చేయాలి






**హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**

**హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లో వానాకాలం ధాన్యం కొనుగోలు, చేయవలసిన ఏర్పాట్లపై వివిధ శాఖల అధికారులు, మిల్లర్లు, ప్యాడీ కాంట్రాక్టర్స్‌తో సమన్వయ సమావేశం**

**జై భీమ్ న్యూస్ హన్మకొండ**

హనుమకొండ జిల్లా లో ఖరీఫ్ సీజన్ కు సంబంధించి ధాన్యం కొనుగోలు ప్రక్రియకు అన్నీ ఏర్పాట్లు సిద్ధం చేయాలని పౌర సరఫరాలు, డీఆర్డీఏ, వ్యవసాయ, తదితర శాఖల అధికారులను జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఆదేశించారు. బుధవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో వానాకాలం ( ఖరీఫ్ సీజన్)2025-26 లో ధాన్యం కొనుగోలు, ఏర్పాట్లను సిద్ధం చేయడంపై వివిధ శాఖల అధికారులు, రైస్ మిల్లర్లు, ప్యాడీ కాంట్రాక్టర్స్ తో సన్నాహక సమావేశాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ పచ్చిగా ఉన్న వరి పొలం హార్వెస్టరులు కోయకుండా అగ్రికల్చర్ అధికారులు చూసుకోవాలని అన్నారు. పొలం బాగా ఉన్నప్పుడు వరి కోత ప్రారంభించేవిధంగా వ్యవసాయ అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. షెడ్యూల్ ప్రకారం ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అన్నీ ఏర్పాట్లు సిద్ధం చేసుకోవాలన్నారు. టార్పాలిన్లు, వెయింగ్ మిషన్లు, మాయిశ్చర్ మిషన్లు, టెంట్, వాటర్, తదితర ఏర్పాట్లు సిద్ధం చేసుకోవాలన్నారు. అక్టోబర్ మొదటి వారంలో ఏర్పాట్లు సిద్ధం చేసుకోవాలన్నారు. అక్టోబర్ 5నాటికల్లా అన్నీ ఏర్పాట్లు చేయాలన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో సరిపోయే అన్ని గన్ని సంచులు అందుబాటులో ఉంచాలన్నారు. ధాన్యం తరలింపు విషయంలో రవాణాకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలన్నారు. ధాన్యాన్ని భద్రపరిచేందుకు గోదాంలు కూడా అందుబాటులో ఉండాలన్నారు. ఎక్కడైనా ఇబ్బందులు తలెత్తితే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. తూకాలకు సంబంధించి సామగ్రిని తూనికలు, కొలతల శాఖ అధికారులు తనిఖీ లు నిర్వహించి ధ్రువీకరణ పత్రం అందజేయాలన్నారు. సంబంధిత శాఖలు ధాన్యం కొనుగోలు ప్రక్రియ సాఫీ గా సాగేవిధంగా చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, జిల్లా సివిల్ సప్లై అధికారి మహేందర్, డీఆర్డీవో మేన శ్రీను, జిల్లా వ్యవసాయ అధికారి రవీందర్ సింగ్, ఎంవీఐ వేణుగోపాల్, ఎఫ్. సీ. ఐ. మేనేజర్ రాజేంద్ర ప్రసాద్, జిల్లా సహకార అధికారి సంజీవరెడ్డి, మార్కెటింగ్ అధికారి సురేఖ, తూనికలు, కొలతలు, వ్యవసాయ అధికారులు,ఏపీఎంలు, రైస్ మిల్లర్లు, ప్యాడీ కాంట్రాక్టర్లు, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో బీసీల 42% రిజర్వేషన్ అమలు తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలు జరుగరాలి

**తెలంగాణ రాజ్యాధికార పార్టీ నాయకులు వరిపల్లి అనిల్ కుమార్**

**జై భీమ్ న్యూస్ హైదరాబాద్**

స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియను ప్రారంభించడానికి ముందు, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అమలు చేయాలని తెలంగాణ రాజ్యాధికార పార్టీ నాయకులు వరిపల్లి అనిల్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో, ఆయన కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీని గుర్తు చేస్తూ, దాని అమలు ఆవశ్యకతను నొక్కి చెప్పారు. "కాంగ్రెస్ పార్టీ తమ కామారెడ్డి డిక్లరేషన్‌లో బీసీ వర్గాలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని హామీ ఇచ్చింది. ఇది కేవలం ఒక హామీ కాదు, బీసీల రాజకీయ సాధికారతకు ఒక మార్గం. ఈ హామీని అమలు చేయడంలో ప్రభుత్వం ఎలాంటి జాప్యం చేయకూడదు" అని అనిల్ కుమార్ తెలిపారు. ఒకవేళ ఈ హామీని అమలు చేయకుండా ఎన్నికలు నిర్వహిస్తే, అది బీసీల హక్కులకు భంగం కలిగించడమేనని ఆయన అన్నారు. "బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించకపోతే, తెలంగాణ రాజ్యాధికార పార్టీ బీసీ వర్గాల తరపున తీవ్రమైన పోరాటానికి దిగుతుంది" అని ఆయన హెచ్చరించారు.

# లైసెన్స్ లేకుండా వాహనం నడిపిన వారికి జరిమానా

**ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ కే సుజాత**

**వరంగల్ జై భీమ్ క్రైమ్ న్యూస్**

వరంగల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో లైసెన్స్ లేకుండా వాహనం నడిపిన ఒక వాహనదారునికి వరంగల్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ అబ్బోజు వెంకటేశం గారు రూ. 500/- జరిమానా విధించారు. అలాగే, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో పట్టుబడిన 15 మందికి కలిపి రూ. 14,100/- జరిమానా విధించినట్లు వరంగల్ ట్రాఫిక్ పోలీస్ ఇన్స్పెక్టర్ కె. సుజాత తెలిపారు.



# గ్రామీణ ప్రజలు ఆయుష్మాన్ ఆరోగ్యమందిర్ సేవలను వినియోగించుకోవాలి

**డిఎంహెచ్ఓ డాక్టర్ అప్పయ్య**

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

జిల్లాలో గ్రామీణ ప్రజలు ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఆయుష్మాన్ ఆరోగ్యమందిర్ (పల్లె దవాఖానాలు) సేవలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఏ. అప్పయ్య విజ్ఞప్తి చేశారు. వైద్య సేవలు ప్రజలకు చేరువ చేయడమే లక్ష్యమని, వీటి ద్వారా వైద్యపరమైన ఖర్చులు తగ్గించుకోవచ్చని ఆయన తెలిపారు. జిల్లాలో ప్రస్తుతం 17 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, 63 ఆయుష్మాన్ ఆరోగ్యమందిర్లు ప్రజలకు అందుబాటులో ఉన్నాయని ఆయన వివరించారు. డాక్టర్ అప్పయ్య మంగళవారం ఎల్కతుర్తి మండలంలోని సూరారం ఆయుష్మాన్ ఆరోగ్యమందిర్ ను ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన స్థానికంగా అమలు చేస్తున్న ఆరోగ్య కార్యక్రమాలను, ప్రజలకు అందిస్తున్న వైద్య సేవలను సమీక్షించారు. సూరారం పరిధిలోని వల్బాపూర్, గుడిబండపల్లిలో జరుగుతున్న ఎన్సిడి స్క్రీనింగ్, టీబీ ముక్త్ భారత్ అభియాన్, గర్భిణీలు, పిల్లలకు అందజేస్తున్న సేవలను పరిశీలించారు. 840 మంది రక్తపోటు రోగుల్లో 316 మంది, 186 మంది షుగర్ రోగులు ప్రస్తుతం ప్రభుత్వ చికిత్స పొందుతున్నారని తెలుసుకున్నారు. మిగతా రోగులను కూడా చికిత్స వైపు మళ్లించాలని ఆయన సూచించారు. బుధవారం 10 మంది పిల్లలకు, 2 గర్భిణీ స్త్రీలకు టీకాలు ఇచ్చినట్లు గమనించిన డిఎంహెచ్ఓ, ఇటీవల ప్రసవించిన మహిళల వివరాలు తెలుసుకున్నారు. వారిని పర్యవేక్షణలో ఉంచాలని, గర్భిణీలను సాధారణ ప్రసవం వైపు ప్రోత్సహించాలని, సిజేరియన్ ఆపరేషన్లపై అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. ఇక టీడీ, యాంటీ రాబీస్ వ్యాక్సిన్ అందుబాటులో లేకపోవడాన్ని గమనించి, వెంటనే పీహెచ్సీ నుండి తెప్పించి ప్రజలకు అందించాలని ఆదేశించారు. గర్భిణీలు ఒకచోట నమోదు చేసుకుని వేరే చోటికి వెళ్ళినా, వారి వివరాలు నమోదు చేసి నిరంతర వైద్య సేవలు అందించాలని ఆయన స్పష్టం చేశారు. కొత్త భవనంలో నల్ల కనెక్షన్ లేకపోవడం వంటి సమస్యలను స్థానికులు డిఎంహెచ్ఓ దృష్టికి తీసుకురాగా, తగిన చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎం.ఎల్.హెచ్.పీ డాక్టర్ సౌమ్య, జిల్లా మాస్ మీడియా అధికారి వి. అశోక్ రెడ్డి, ఏఎన్ఎం ఎం. మమత, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



# భద్రకాళి అమ్మవారు గాయత్రి మాత ఆలంకారం

**సింహవాహన, గజవాహన సేవల వైభవం**






**వరంగల్ జై భీమ్ న్యూస్**

వరంగల్ మహానగరంలో చారిత్రక ప్రాధాన్యం గల శ్రీ భద్రకాళి దేవస్థానంలో దేవిశరన్నవరాత్రులు మూడవ రోజుకు చేరుకున్నాయి. ఉదయం 4 గంటలకు నిత్యాహ్నికం అనంతరం అర్చకులు అమ్మవారిని గాయత్రి మాత ఆలంకారంలో దర్శనమిచ్చారు. సింహవాహన సేవ (ఉదయం) గజవాహన సేవ (సాయంకాలం) వైభవంగా నిర్వహించారు. చంద్రఘంటా క్రమంలో అమ్మవారిని సేవించడం వలన సాధకులను బాధించే అసురశక్తులు తొలగుతాయని, మహిషమర్ధిని క్రమంలో ఆరాధన వలన దుర్మదము, జాడ్యం తొలగి సాధన సక్రమంగా సాగుతుందని శ్రీ భద్రకాళి శేషు తెలిపారు. బుధవారం విశేష అలంకరణకు దుగ్యాల మనోహర్ రావు పద్మ దంపతులు, నిహారిక అభిషేక రావు తదితరులు ఉభయదాతలుగా సేవలందించారు. వారికి దేవాలయ తరపున శేష వస్త్రములు, ప్రసాదములు బహుకరించారు. భక్తుల సౌలభ్యం కోసం ప్రత్యేక క్యూ లైన్లు, మంచినీటి సదుపాయం, మధ్యాహ్న భోజనం వంటి ఏర్పాట్లు దేవాలయ చైర్మన్, ధర్మకర్తలు పర్యవేక్షించారు. శ్రీ భద్రకాళి సేవా సమితి కన్వీనర్ అయితా గోపీనాథ్ ఆధ్వర్యంలో మధ్యాహ్నం రాత్రి అశేష అన్నదానం నిర్వహించారు. బుధవారం రోజున అమ్మవారి దర్శనం చేసిన వారిలో దేవాలయ చైర్మన్ శ్రీ ఇనుగాల వెంకటరామిరెడ్డి తదితరులు ఉన్నారు. సాయంకాలం సాంస్కృతిక కార్యక్రమాలలో భక్తుల ఆనందానికి హరికథ, భక్తి సంగీతం, కర్నాటక సంగీతం, కూచిపూడి నృత్యాలు నిర్వహించబడగా భక్తులు ఉత్సాహంగా ఆస్వాదించారని ఆలయ ఈఓ రామల సునీత తెలిపారు.

# గ్రూప్ 1 ర్యాంకర్లకు తెలంగాణ హైకోర్టులో ఊరట!



**(హైదరాబాద్ జై భీమ్ న్యూస్)**

??గ్రూప్1మెయిన్స్ పరీక్షల ర్యాంక్ ల విషయంలో తెలంగాణ హైకోర్టు సింగిల్ బెంచ్ ఇచ్చిన తీర్పుపై డివిజన్ బెంచ్ స్టే విధించిం ది,దీంతో గ్రూపు1ర్యాంకర్లకు టీజీపీఎస్సీ కి భారీ ఊరట లభించింది, ఈ నిర్ణయంతో గ్రూపు1నియామకాలకు లైన్ క్లియర్ అయింది. గ్రూప్-1 తుది మార్కుల జాబితా, జనరల్ ర్యాంకింగ్స్‌ను రద్దు చేస్తూ ఇటీవల సింగిల్ బెంచ్ ఇచ్చిన తీర్పుపై టీజీపీఎస్సీ డివిజన్ బెంచ్‌లో అప్పీల్ చేసింది. ఈ నేపథ్యంలో బుధవారం హైకోర్టు డివిజన్ బెచ్ విచారణ జరిపింది. 2011లో గ్రూప్-1 నిర్వహించారు. ఆ తర్వాత 2022లో నిర్వహిస్తే సుప్రీం కోర్టు రద్దు చేసింది. 14 ఏళ్ల తర్వాత గ్రూప్-1 నియామ కాలు జరుగుతున్నాయి. ఈ సమయంలో ప్రక్రియను సింగిల్ బెంచ్ రద్దు చేసింది. తెలుగులో మెయిన్స్ జవాబులు రాసిన వారిపట్ల పక్షపాతం చూపించారన డానికి ఎలాంటి ఆధారాలు లేవని కోర్టుకు ప్రభుత్వం తరపున ఏజీ సుదర్శన్ రెడ్డి తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత గ్రూప్-1 పోస్టులు భర్తీ కాలేదా..? 2014 నుంచి అసలు గ్రూప్-1 రిక్రూట్మెంట్ జరగలేదా..? అని హైకోర్టు ప్రశ్నించింది.

# బిఆర్ఎస్‌లో చేరిన శంషాబాద్ బిజెపి నేత

**హైదరాబాద్,సెప్టెంబర్24(జై భీమ్ న్యూస్):**

శంషాబాద్ మున్సిపాలిటీలో భారతీయ జనతా పార్టీకి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. మున్సిపాలిటీలో బీజేపీ సీనియర్ నాయకుడిగా ఉన్న కొలను ప్రదీప్ రెడ్డి బీఆర్ఎస్‌లో చేరారు. తెలంగాణ భవన్‌లో పట్లోళ్ల కార్తీక్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆయనకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గులాబీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. శంషాబాద్ ప్రాంతంలో ప్రదీప్ రెడ్డికి ఉన్న మంచి పేరు, ప్రజల్లో ఆయనకు ఉన్న ఆదరణ పార్టీకి మరింత బలం చేకూరుస్తుందని ఈ సందర్భంగా కేటీ-ఆర్ అన్నారు. కొలను ప్రదీప్ రెడ్డితో పాటు- ఆయన అనుచరులు, అభిమానులు కూడా బీఆర్ఎస్‌లో చేరారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE సమస్యలపై సమరంగా Jai Bheem TV STRUGGLE FOR JUSTICE సామాన్యుడి ఆయుధంగా

# నాటక రంగానికి శేఖర్ బాబు చేసిన సేవలు మరవలేనివి






**కళలకు నిలయం ఓరుగల్లు**
**పందిళ్ల శేఖర్‌బాబు స్మారక నాటకోత్సవం కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన కుడా మాజీ (చైర్మన్ ఓబీసీ చైర్మన్) సుందర్ రాజ్ యాదవ్**

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ, చలనచిత్ర అభివృద్ధి సంస్థ సౌజన్యంతో నిర్వహించే ప్రముఖ రంగస్థల కళాకారుడు పందిళ్ల శేఖర్‌బాబు స్మారక నాటకోత్సవం-2025 కార్యక్రమాన్ని బుధవారం బాలసముద్రంలోని కాళోజి కళాక్షేత్రంలో ఘనంగా నిర్వహించారు. రెండో రోజు ప్రారంభమైన ఈ నాటక మహోత్సవానికి ముఖ్య అతిథిగా కుడా మాజీ చైర్మన్ ఓబీసీ చైర్మన్ సుందర్ రాజ్ యాదవ్ హాజరయ్యారు. ముందుగా జ్యోతి ప్రజ్వాలన వెలిగించి నాటక రంగా కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం సుందర్ రాజ్ యాదవ్ మాట్లాడారు. పందిళ్ళ శేఖర్ బాబు నాటకాలను మూడు రోజులపాటు నిర్వహించడం ఒక అద్భుతమైన కార్యక్రమమని అన్నారు. పందిళ్ళ శేఖర్ బాబు స్మారక నాటకోత్సవాలు నిర్వహించడం ఓరుగల్లుకి కీర్తి ప్రతిష్టతను తెచ్చారని సుందర్ రాజ్ యాదవ్ అన్నారు. ఎంతో అభివృద్ధి చెందిన కాలంలో ఇలాంటి నాటక కార్యక్రమాన్ని నిర్వహించడం ఎంతగానో సంతృప్తి ఇచ్చింది అన్నారు. అమ్మ చెక్కిన బొమ్మ, కస్తూరి తిలకం లాంటి పౌరాణిక పాత్రలో వేసిన చాలా అద్భుతంగా ఉన్నాయని తెలిపారు. నాటక రంగం కోసం అహర్నిశలూ కృషి చేసి, ఎన్నో రంగస్థల ప్రదర్శనలతో తనతో పాటు అనేకమంది నాటక కళాకారులను ప్రోత్సహించి, శిక్షణ ఇచ్చి, అత్యుత్తమ కళాకారులుగా తీర్చిదిద్దిన ఘనత శేఖర్‌బాబుకే దక్కుతుందని కుడా మాజీ చైర్మన్ ఓబీసీ చైర్మన్ సుందర్ రాజ్ యాదవ్ కొనియాడారు. నాటకాలే ప్రాణంగా భావించి తన జీవితాన్ని నాటక రంగానికి అంకితం చేసిన మహానుభావుడు పందిళ్ళ శేఖర్ బాబు అని గుర్తు చేశారు..మనిషి జీవన సురాగం మనిషిని పెద్దగా చూపించేది సినిమా అయితే, అదే మనిషిని చిన్నగా చూపించేది టీవీ. కానీ, మనిషిని మనిషిగా చూపించేది నాటకం. బాధల నుండి ప్రశాంతతవైపు, ఆవేదన నుండి ఆనందంవైపు, నడిపించేది నాటకం అని చెప్పారు. భవిష్యత్తులో నాటక రంగం అంతరించకుండా ఉండాలంటే బాల్య దశలోనే నాటకాల రంగంపై పిల్లలకు అవగాహన కల్పించాల్సిన బాధ్యత తల్లిదండ్రుల పైన ఉందని కుడా మాజీ చైర్మన్ ఓబీసీ చైర్మన్ సుందర్ రాజ్ యాదవ్ గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో అశోక్ బాబు, సంజీవరెడ్డి అశోక్ రాజు, ఆకుల సదానందం, మాడిశెట్టి రమేష్, గూడూరు బాలాజీ, వెంకట్ అశోక్ లు పాల్గొన్నారు.

## ఐసీడీఎస్ పుట్టిల్లుగా సిడిపిఓకి ఘనంగా శ్రీమంతం






**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

జిల్లాలో పోషణ మాసం కార్యక్రమాలు బుధవారం పరకాల, దామెర మండలాల్లో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాలకు జిల్లా సంక్షేమ అధికారి జయంతి హాజరై మాట్లాడుతూ %-% సామాజిక వేడుకల ద్వారా ప్రజల్లో ప్రవర్తనలో మార్పు తీసుకురావచ్చని తెలిపారు. అందుకే అంగన్వాడీ కేంద్రాల్లో సామూహిక శ్రీమంతాలు, అన్నప్రాసన, అక్షరాభ్యాసం, ఆరోగ్య దివాస్ వంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని వివరించారు. ఈ సందర్భంగా పరకాల ఐసీడీఎస్ సిడిపిఓ స్వాతికి ఐసీడీఎస్ పుట్టిల్లుగా ఘనంగా శ్రీమంతం కార్యక్రమం నిర్వహించగా, దీనిని జిల్లా సంక్షేమ అధికారి జయంతి చేతుల మీదుగా ఆచరించడం విశేషం. గర్భిణీలకు నిర్వహించిన శ్రీమంతంలో స్థానిక మహిళలు, అంగన్వాడీ కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొన్నారు. అనంతరం దామెర ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించిన మెగా హెల్త్ క్యాంప్లో జయంతి పాల్గొని, అనీమియాతో బాధపడుతున్న కిషోర బాలికలు, గర్భిణీలు, బాలింతలు, పోషకాహార లోపం ఉన్న పిల్లలకు వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మహేందర్, గైనకాలజిస్ట్ డాక్టర్ కవిత, సిడిపిఓ స్వాతి, పోషణ అభియాన్ జిల్లా కోఆర్డినేటర్ సుమలత, సూపర్వైజర్లు పద్మావతి, రాణి, అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## భూభారతి దరఖాస్తుల పరిష్కారాన్ని మరింత వేగవంతం చేయాలి

**హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి**



**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

భూభారతి దరఖాస్తుల పరిష్కారానికి తీసుకుంటున్న చర్యలను మరింత వేగవంతం చేయాలని హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ ఎ. వెంకట్ రెడ్డి అన్నారు. బుధవారం హనుమకొండ జిల్లా హసన్ పర్తి తహసీల్దార్ కార్యాలయాన్ని జిల్లా అదనపు కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా భూభారతి దరఖాస్తుల పరిష్కారానికి తీసుకుంటున్న చర్యలు, ఇప్పటివరకు ఎన్ని దరఖాస్తులను పరిష్కరించారు, ఇంకా ఎన్ని దరఖాస్తులు పరిష్కరించాల్సి ఉందనే వివరాలను తహసీల్దార్ చల్లా ప్రసాద్, నాయబ్ తహసీల్దార్ రహీమ్, ఆర్ఐలు ఫాజిల్, ప్రసాద్, ఇతర అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ రెవెన్యూ సదస్సులలో వచ్చిన భూభారతి దరఖాస్తులపై నిబంధనల మేరకు విచారణ చేసి వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు. ఈ సందర్భంగా ఇతర రెవెన్యూ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## ప్రేమ పేరుతో మైనర్ బాలికపై దారుణం

### నిందితుడికి జీవిత ఖైదు, రూ.70 వేల జరిమానా

**కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా జై భీమ్ న్యూస్**

మైనర్ బాలికను ప్రేమ పేరుతో మాయమాటలు చెప్పి గర్భవతిని చేసిన వివాహితుడికి ఆసిఫాబాద్ జిల్లా ప్రిన్సిపల్ అండ్ సెషన్స్ కోర్టు ప్రధాన న్యాయమూర్తి ఎంవీ రమేష్ జీవిత ఖైదు శిక్షతో పాటు రూ.70 వేల జరిమానా విధించారు. ఈ విషయాన్ని జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ ఐపీఎస్ తెలిపారు. జిల్లాలోని ఒక మండలానికి చెందిన 17 ఏళ్ల మైనర్ బాలికను బడిగే తిరుపతి (26) అనే వివాహితుడు ప్రేమ పేరుతో మాయమాటలు చెప్పి శారీరకంగా వేధించాడు. అనంతరం ఆమెను గర్భవతిని చేశాడు. 2020 మే 20న బాలిక మెడలో తాళి కట్టి పెళ్లి చేసుకున్నట్లు చూపించాడు. విషయం బయటపడడంతో బాధితురాలి తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కౌటాల పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. దర్యాప్తు అనంతరం కోర్టులో నిందితుడిని హాజరుపరిచగా, పబ్లిక్ ప్రాసిక్యూటర్ వాదనలు, సాక్ష్యాధారాల ఆధారంగా కోర్టు నిందితుడు తిరుపతిని దోషిగా తేల్చింది. ఫోక్సో చట్టం, ఎస్సీ ఎస్టీ చట్టం కింద జీవిత ఖైదు శిక్ష, రూ.70 వేల జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించింది. ఈ కేసులో నిందితుడికి శిక్ష పడేలా కృషి చేసిన పోలీసులు, భరోసా సెంటర్ సిబ్బందిని జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ అభినందించారు.

## పాలేరు నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలులిమంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

**జై భీమ్ న్యూస్ ఖమ్మం**





గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పన కోసం ఎంత ఖర్చయిన వెనుకాడకుండా ప్రభుత్వం నిధులు కేటాయిస్తుంది. గత పదేళ్లు అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్న పాలేరు నియోజకవర్గానికి కోట్ల రూపాయలు వెచ్చించి అభివృద్ధి చేస్తున్నాం. ఈరోజు ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేయడం జరిగింది. ఖమ్మం రూరల్ మండలం ఎం.వెంకటాయపాలెంలో రూ.15 కోట్లతో 9,700 మెట్రిక్ టన్నుల కోల్డ్ స్టోరేజ్ నిర్మాణం, రూ.77 లక్షలతో ఆరెంపుల నుంచి ఖమ్మం వరకుబీటీ రోడ్డు, రూ.15లక్షలతో అంతర్గత సీసీ రోడ్లు, రూ.20లక్షలతో పశుసంవర్ధక శాఖ సబ్ సెంటర్ నూతన భవనం, రూ.13.50 లక్షలతో ప్రాథమిక పాఠశాలలో అదనపు తరగతి గదుల నిర్మాణానికి శంకుస్థాపనలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాతో పాటు రాష్ట్ర నీటి పారుదల అభివృద్ధిసంస్థ చైర్మన్ మువ్వా విజయ్ బాబు , రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్ చైర్మన్ రాయల నాగేశ్వర్ రావు , మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ ,మార్కెట్ కమిటీ చైర్మన్లు, జిల్లా కలెక్టర్ , పోలీస్ కమిషనర్ , కాంగ్రెస్ సీనియర్ నాయకులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, ఇతర అధికారుల పాల్గొన్నారు.

## 2025-26 వానాకాలం సీజన్‌లో రైతులు పండించిన వరిధాన్యం సేకరణకు పకడ్బందీగా చర్యలు చేపట్టాలి: అదనపు కలెక్టర్ సంధ్యారాణి



**జై భీమ్ న్యూస్ వరంగల్**

బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆదనవు కలెక్టర్ మాట్లాడుతూ రైతులు పండించిన ప్రతీ గింజను కొనుగోలు చేయాలన్నారు. ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధరకు రైతుల వద్ద ధాన్యం కొనుగోళ్లు చేస్తామన్నారు. ఖరీఫ్ సీజన్ ధాన్యం కొనుగోలు కేంద్రాలను అక్టోబర్ మొదటి వారంలో ప్రారంభించాలన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు కావాల్సిన అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. కొనుగోలు కేంద్రాల్లో అన్ని వసతులు ఉండేలా చూడాలని, ప్యాడీక్లీనర్, వేయింగ్, తేమ యంత్రాలు, అవసరమైన గన్ని సంచులు, టార్పాలిన్ కవర్లు అందుబాటులో పెట్టుకోవాలన్నారు. రైతుల వద్ద కొనుగోలు చేసిన ధాన్యం వివరాలు ఎప్పటికప్పు డు ఓ.పి.ఎం.ఎస్‌లో నమోదు చేయాలని, గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని రైతులకు ఇబ్బందులు జరగకుండా, జాగ్రత్త పడాలన్నారు. శుభ్రపరచిన ధాన్యం కేంద్రాలకు తీసుకొచ్చేలా రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. అన్ని ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పనిచేసి జిల్లాలో ధాన్యం కొనుగోళ్లను సజావు గా కొనసాగించాలన్నారు. ఈ సమావేశంలో జెడ్పి సీ.ఈ.ఓ, ఇంచార్జి డి.ఆర్డీ.ఓ రామిరెడ్డి, డీ.ఎస్.వో కిష్టయ్య, పౌర సంబంధాల జిల్లా మే నేజర్ సంధ్యారాణి, జిల్లా మార్కెటింగ్ అధికారి సురేఖ, జిల్లా కో-ఆపరేటివ్ నీరజ, ఏ.డి.ఏ దామోదర రెడ్డి, ఐ.కె.పి, సహకార శాఖల సిబ్బంది సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ఏకాశీల కళాశాలలో బతుకమ్మ పండుగ వేడుకలు




**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

ఏకాశీల జూనియర్ కళాశాలలో నానబియ్యం బతుకమ్మ వేడుకలను సాంస్కృతిక వాతావరణంలో ఎంతో ఆనందంగా జరిగాయి. విద్యార్థులు, ఉపాధ్యాయులు, సిబ్బంది ఉత్సాహంగా పాల్గొని పూల బతుకమ్మలను అలంకరించారు. పాటలు పాడుతూ, సంప్రదాయ ఆటపాటలతో ఆనందాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా ఏకాశీల గ్రూప్ చైర్మన్ గౌరు తిరుపతి రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు బతుకమ్మ పండుగ ప్రాముఖ్యతను వివరించి, మన సంప్రదాయాలు, సాంస్కృతిక విలువలను కొత్త తరానికి చేరవేయాలని పిలుపునిచ్చారు. క్యాంపస్ అంతటా పూల పరిమళాలతో, ఆనందోత్సాహాలతో నాలుగవ రోజు బతుకమ్మ వేడుకలు అంగరంగ వైభవంగా సాగాయి. ఈ కార్యక్రమంలో ఏకాశీల డైరెక్టర్ జితేందర్ రెడ్డి, ప్రిన్సిపాల్ తిరుపతి రెడ్డి, రాజిరెడ్డి మరియు అధ్యాపకులు,, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు

## చాపలగూడెం గ్రామ నిరుపేద కుటుంబానికి అండగా నిలిచిన శరత్ కుమార్ రెడ్డి

**వికారాబాద్ జిల్లా జై భీమ్ న్యూస్:**

ఈరోజు ఉదయం తెల్లవారుజామున వికారాబాద్ జిల్లా కులకచర్ల మండలం చాపలగూడెం గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన బైండ్ల రాములు అనే వ్యక్తి అనారోగ్యంతో మరణించారు. ఈ విషయాన్ని గ్రామ మాజీ సర్పంచ్ గండి లక్ష్మయ్య ద్వార తెలుసుకున్న కెఎస్ఆర్ ట్రస్ట్ చైర్మన్ శరత్ కుమార్ రెడ్డి, స్పందించి తాను అందుబాటులో లేకపోయినా ట్రస్ట్ సభ్యులతో ఆ కుటుంబానికి అంత్యక్రియల కొరకు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో సిద్దయ్య సత్తయ్య బైండ్ల బాలకృష్ణ రామచంద్రయ్య గోపాల్ మొగులయ్య బాబు చాపలగూడెం గ్రామం మాజీ సర్పంచ్ గండి లక్ష్మయ్య పాల్గొన్నారు. గతంలో ఆ కుటుంబానికి కెఎస్ఆర్ ట్రస్ట్ చైర్మన్ శరత్ కుమార్ రెడ్డి అండగా నిలిచారు. ఆ కుటుంబానికి అన్ని విధాలుగా ఆర్థిక సహాయం అందించారు.



# అంబేద్కర్ పేరుమీద సంఘాలతో బిక్షం ఎత్తుకునే బిచ్చగాళ్ళు ఎవరు ?


**అంబేద్కర్ వారసులు ఎవరు అంబేద్కర్ ఆశయాల కోసం పనిచేసే వాళ్ల ?**
**అగ్రవర్ణాల పార్టీల జెండాలు మోసే వాళ్లు అంబేద్కర్ వారసుల ?**
**బీఎస్పీ వరంగల్ జిల్లా ఇంచార్జ్ జన్ను అనిల్ కుమార్**

**జై భీమ్, సెప్టెంబర్ 24 వరంగల్**

అంబేద్కర్ ఈ దేశ ప్రజల కోసం తన నలుగురు పిల్లలను భార్యను సైతం పోగొట్టుకొని ఎన్నో అవమానాలు భరించి ఈ దేశంలో ఉండే 100.కి 85 శాతం ఉన్న బహుజనులదే రాజ్యం మీ ఓటు మీరు వేసుకుంటే రాజు అవుతావు మీ ఓటు అగ్రవర్ణాలకు ఓటు వేస్తే బానిస అవుతావు అని చెప్పాడు కానీ అంబేద్కర్ సంఘాలతో అగ్రవర్ణాల పార్టీల జెండాలు మోసి అంబేద్కర్ వారసులమంటూ చెప్పుకుంటూ ఎస్సీ భూములను అగ్రవర్ణాల అండదండతోని కబ్జా చేసి మేము అంబేద్కర్ వారసులమంటూ చెప్పుకుంటున్న అంబేద్కర్ వాదులు తోటి దళితులు అని చూడకుండా మీద పడి దోచుకుంటున్న దొంగలు అంబేద్కర్ వారసులు ఎలా అవుతారు అంబేద్కర్ వారసులు మీరు అయితే అంబేద్కర్ రచించిన రాజ్యాంగం గురించి మన ప్రజలకు తెలియపరచకుండా అగ్రవర్ణాల పార్టీలు ఏ పార్టీ అధికారం ఉంటే ఆ పార్టీ జెండా మోసే కూలీలు అంబేద్కర్ వారసుల. ఈరోజు పూరి గుడిసెలో ఉన్న నీ దగ్గరికి వచ్చి మాకు ఓటేయండి అని అడుక్కునే రాజకీయ నాయకుడు నీ దగ్గరికి ఎందుకు వచ్చాడు కారణం అంబేద్కర్ సాధించిన ఓటు హక్కు అని ఎంతమందికి ప్రజలకు తెలియపరచారు గుడిసెలో ఉన్నోడికైనా టాటా బిర్లా కైనా ఒక్కటే ఓటు కల్పించారు. అంబేద్కర్ ఈ దేశ ప్రజలకు పోరాడటానికి కత్తి ఇవ్వలేదు ఓటు అనే ఆయుధం ఇచ్చాడు రాజుల కడుపులో రాజులు పుడతారు అని చరిత్ర చెబుతుంది కానీ ఆ చరిత్రను తిరగ రాసిన వీరుడు అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ఓటు హక్కు ద్వారా పూరి గుడిసెల్లో ఉండే వాళ్లను కూడా ఓటు అనే ఆయుధంతో రాజు అవుతావని చెప్పిన మహానుభావుడు అంబేద్కర్ అంబేద్కర్ పేరుతో అంబేద్కర్ సంఘాలతో అంబేద్కర్ విగ్రహాలతో అంబేద్కర్ వారసులమంటూ చందాలు వసూలు చేసుకుంటూ పొట్టకూటికోసం జీవనం సాగిస్తున్న వాళ్లు ఈ దేశంలో కొన్ని వేలల్లో ఉన్నారు. అంబేద్కర్ సంఘాలతో అగ్రవర్ణాల జెండాలు మోసే చెంచాలు కూలీలు కూడా ఈరోజు అంబేద్కర్ వారసులమంటూ దొంగ మాటలు చెబుతున్నారు. అంబేద్కర్ వారసులంటే అంబేద్కర్ ఆశయాల కోసం పోరాటం చేసేవాడు అంబేద్కర్ వారసుడు అంబేద్కర్ పేరుతో అగ్రవర్ణాలకు ఓటు వేసి బ్లూ కండువా కప్పుకొని జై భీమ్ అని చెప్పే వాళ్ళు అంబేద్కర్ వారసులు ఇప్పటికీ కాదు ఇప్పటికైనా అంబేద్కర్ గురించి తెలుసుకోండి అంబేద్కర్ చెప్పిన పొలిటికల్ ఇస్ దా మాస్టర్ కి ఈ దేశంలో ఉండే బహుజనులే ప్రధాన మంత్రులు ముఖ్యమంత్రిలు కావాలి అని చెప్పాడు కానీ అంబేద్కర్ వాదులమంటూ అగ్రకుల జెండాలు మోయమని అంబేద్కర్ ఎప్పుడు చెప్పలేదు.



## భద్రకాళి అమ్మవారు గాయత్రీ మాతగా భక్తులకు దర్శనం



**వరంగల్ జై భీమ్ న్యూస్**

చరిత్ర ప్రసిద్ధిగాంచిన వరంగల్ శ్రీ భద్రకాళి దేవస్థానంలో జరుగుతున్న దేవిశరన్నవరాత్రులు మూడవ రోజుకు చేరుకున్నాయి. ఉదయం 4 గంటలకు నిత్యహ్నికం అనంతరం అమ్మవారిని గాయత్రి మాతగా అర్చకులు అలంకరించారు. బుధవారం ఉదయం చంద్రఘంటా క్రమంలో సింహవాహన సేవ, సాయంకాలం మహిషమర్ధిని దుర్గా క్రమంలో గజవాహన సేవల్లో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. చంద్రఘంటా రూపంలో ఆరాధించిన అమ్మవారు సాధకులను పట్టిపీడించే అసురశక్తులను తొలగిస్తారని, మహిషమర్ధిని రూపంలో పూజించడం వలన దుర్మదం, జాడ్యం తొలగిపోతుందని భద్రకాళి శేషు తెలిపారు. అమ్మవారి విశేష అలంకరణకు దుగ్యాల మనోహర్ రావు %-% పద్మ దంపతులు, నిహారిక అభిషేక రావు తదితరులు ఉభయదాతలుగా వ్యవహరించారు. పూజ అనంతరం వారికి శేష వస్త్రాలు, ప్రసాదాలు అందజేయబడ్డాయి. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ప్రత్యేక క్యూ లైన్లు, మంచినీటి సదుపాయం, మధ్యాహ్న భోజన ఏర్పాట్లను దేవాలయ చైర్మన్ ఇనుగాల వెంకటరామిరెడ్డి, ధర్మకర్తలు పర్యవేక్షించారు. అలాగే సేవా సమితి కన్వీనర్ అయితా గోపీనాథ్ ఆధ్వర్యంలో మధ్యాహ్నం, రాత్రి అన్నదానం నిర్వహించబడింది. సాయంత్రం భాగంగా జరిగిన సాంస్కృతిక కార్యక్రమాల్లో హరికథ, భక్తి గీతాలు, కర్నాటక సంగీతం, కూచిపూడి నృత్యాలు భక్తులను ఆకట్టుకున్నాయి.

## ప్రతిపక్ష హోదా ఇవ్వాలంటూ జగన్ పిటిషన్

**స్పీకర్ తదితరులకు హైకోర్టు నోటీసులు**
**విచారణ అక్టోబర్ 4కు వాయిదా**

**అమరావతి,సెప్టెంబర్ 24(జై భీమ్ న్యూస్):**

తనకు ప్రతిపక్ష హోదా ఇవ్వాలని స్పీకర్‌ను ఆదేశించాలని కోరుతూ మాజీ సీఎం జగన్ వేసిన పిటిషన్‌పై బుధవారం హైకోర్టులో విచారణ జరిగింది. ఈ నేపథ్యంలో ప్రతివాదులుగా ఉన్న అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, సెక్రటరీ జనరల్ ప్రసన్నకుమార్‌కు న్యాయస్థానం నోటీసులు జారీ చేసింది. గతంలో జగన్ వేసిన పిటీ-షన్‌ను కూడా ఈ పిటిషన్‌కు కలపాలని ఆదేశించింది. గతంలో జగన్ రాసిన లేఖపై స్పీకర్ అయ్యన్నపాత్రుడు రూలింగ్ ఇచ్చారు. ప్రజలు ఇవ్వని ప్రతిపక్ష హోదాను తామెలా ఇస్తామని ప్రశ్నించారు. రాజ్యాంగం, అసెంబ్లీ నిబంధనలు అంగీకరించవని ఆయన స్పష్టం చేశారు. స్పీకర్ రూలింగ్‌పై హైకోర్టును జగన్ ఆశ్రయించారు. తనకు ప్రతిపక్ష హోదా ఇవ్వాలని స్పీకర్‌ను ఆదేశించాలని పిటిషన్ వేశారు. ఈ మేరకు విచారణ చేపట్టిన హైకోర్టు విచారణను అక్టోబర్ 4కు వాయిదా వేసింది.

## ఉరి తీస్తున్నారంటేనే అత్యవసర కేసు

**మిగతావేవీ అత్యసవరంగా పరిగణించం - సుప్రీం కోర్టు స్పష్టీకరణ**

**న్యూఢిల్లీ,సెప్టెంబర్ 24(జై భీమ్ న్యూస్):**

అత్యవసర విచారణకు సంబంధించి దాఖలు చేసిన ఓ పిటిషన్‌పై సర్వోన్నత న్యాయస్థానం అసహనం వ్యక్తంచేసింది. ఎవరినైనా ఉరి తీస్తున్నారంటే తప్ప మరే కేసునూ అదేరోజున అత్యవసరంగా విచారించబోమని జస్టిస్ సూర్యకాంత్ ధర్మాసనం స్పష్టం చేసింది. న్యాయమూర్తులపై ఉండే ఒత్తిడి, పని గంటల గురించి ఎవరైనా ఆలోచిస్తున్నారా? అని ప్రశ్నించింది. తాము ఎన్ని గంటలు నిద్రపోతున్నామో తెలుసా? అంటూ ఆగ్రహం వ్యక్తంచేసింది. బుధవారం ధర్మాసనం అత్యవసర జాబితా కోసం కేసులను పరిశీలిస్తున్న నేపథ్యంలో శోభా గుప్తా అనే న్యాయవాది ఓ పిటిషన్‌ను న్యాయస్థానానికి అందజేశారు. రాజస్థాన్‌లోని ఒక నివాసగృహాన్ని ఈరోజు వేలం వేయనున్నారని.. ఈ రోజు విచారణ జరపకపోతే ఇల్లు చేజారిపోతుందని పేర్కొన్నారు. అందువల్ల దానిపై అత్యవసర విచారణ జరపాలని సుప్రీంకోర్టును కోరారు. దీనిపై స్పందిస్తూ.. జస్టిస్ సూర్యకాంత్ ఈ వ్యాఖ్యలు చేశారు. ఒకరి స్వేచ్ఛ ప్రమాదంలో ఉంటే తప్ప తాము అత్యవసరంగా విచారణ చేపట్టబోమని స్పష్టంచేశారు. అనంతరం ఇల్లు వేలం నోటీసు ఎప్పుడు జారీ చేశారని జస్టిస్ సూర్యకాంత్ న్యాయవాదిని అడిగారు. గత వారం వేలం నోటీ-సు జారీ చేశారని.. బకాయి ఉన్న మొత్తంలో ఇప్పటికే సగం చెల్లించారని లాయర్ కోర్టుకు తెలియజేశారు. దీంతో శుక్రవారం ఈ పిటిషన్‌ను జాబితాలో చేర్చాలని న్యాయమూర్తి సూచించారు.

## జిడబ్ల్యుఎంసి కార్యాలయంలో బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య

**జిడబ్ల్యుఎంసి మహిళల సిబ్బందితో కలిసి బతుకమ్మ ఆడిన ఎంపీ**





**వరంగల్ జై భీమ్ న్యూస్**

గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో బతుకమ్మ వేడుకలకు వరంగల్ మేయర్ గుండు సుధారాణి, జిడబ్ల్యుఎంసి కమిషనర్ చాహత్ బాజ్‌పాయ్ కలసి వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య ముఖ్యఅతిథిగా హాజరై జి డబ్ల్యు ఎం జిడబ్ల్యుఎంసి మహిళా సిబ్బందితో కలిసి బతుకమ్మ ఆడారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ.... బతుకమ్మ పండుగ తెలంగాణ మహిళల ఆత్మీయత, సమైక్యతకు ప్రతీక. ఇది కేవలం పూల పండుగ మాత్రమే కాదు, మహిళల సాధికారతకు, సమాజంలో వారి పాత్రకు ప్రతీక అని అన్నారు. పూలతో తయారు చేసిన బతుకమ్మ ప్రకృతి సమతుల్యత, పర్యావరణ పరిరక్షణకు సూచిక అని, బతుకమ్మ పాటలు మన ఆత్మీయతను కొత్త తరాలకు చేరవేసే శక్తివంతమైన సాధనం అన్నారు. స్వయం సహాయక సంఘాల మహిళలు తమ కృషి, ప్రతిభతో కుటుంబ అభివృద్ధి, ఆర్థిక స్వావలంబనలో కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. ఇలాంటి సాంప్రదాయ పండుగలు మహిళల ఆత్మవిశ్వాసం పెంపొందించడంలో, పరస్పర ఐక్యతను బలపరచడంలో తోడ్పడతాయి అన్నారు. తెలంగాణ ప్రభుత్వం మహిళా సాధికారత, గ్రామీణ అభివృద్ధి, సాంస్కృతిక పరిరక్షణ దిశగా పలు చర్యలు చేపడుతోంది. అందులో బతుకమ్మ పండుగ ప్రత్యేక స్థానం కలిగి ఉంది అని, ప్రతీ ఒక్కరూ ఈ పండుగను పర్యావరణ హితంగా, సమైక్యతతో జరుపుకోవాలి అని ఎంపీ డా. కడియం కావ్య అన్నారు. అక్కడి మహిళలతో ఎంపీ డాక్టర్ కడియం కావ్య ముచ్చటించారు, అనంతరం వారు ఎంపీతో కలసి సెల్ఫీలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో జి డబ్ల్యు ఎం జిడబ్ల్యుఎంసి అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బెట్టింగ్ యాప్‌ల కేసు

న్యూఢిల్లీ : బాలీవుడ్ నటుడు సోనూ సూద్ బుధవారం ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ విచారణకు హాజరయ్యారు. నిషేధిత బెట్టింగ్ యాప్‌లకు ప్రచారం చేసిన కేసులో విచారణకు రావాలని ఈడీ గతంలో సోనూ సూద్‌కి సమన్లు జారీ చేసింది. అయితే కొన్నిరోజులుగా పంజాబ్‌లోనే ఉండి వరద బాధితులకు అండగా నిలిచిన సోనూ తాజాగా ఢిల్లీలోని ఈడీ కార్యాలయానికి చేరుకున్నారు. విచారణలో భాగంగా.. బెట్టింగ్ యాప్‌ల ప్రచారం వాటితో సోనూ సూద్‌కి ఉన్న సంబంధాలు ప్రచారానికి తీసుకున్న డబ్బుల గురించి అధికారులు ఆయనను ప్రశ్నిస్తున్నట్లు-సమాచారం. ఈ కేసులో ఇప్పటికే పలువురు సినీ, క్రీడా ప్రముఖులను ఈడీ విచారించింది. ఇటీ-వల సురేశ్ రైనా, యువరాజ్ సింగ్, నటి మంచు లక్ష్మి, నటు-డు విజయ్ దేవరకొండ, రానా కూడా విచారణకు హాజరయ్యారు. చట్టవిరుద్ధమైన బెట్టింగ్ కార్యకలాపాలను ప్రోత్సహించడం, నల్లధనం లావాదేవీలకు సంబంధించిన ఆరోపణలపై ఈడీ దర్యాప్తు చేస్తోంది.

## సి. కే.ఎం ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రిలో ఔట్సోర్సింగ్ ఉద్యోగుల జీతాలు జమ

**జై భీమ్ న్యూస్ వరంగల్**

వరంగల్‌లోని సి.కే.ఎం. ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రిలో ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల నిరసనకు (వాట్స్ అప్ గ్రూప్‌లో తిరిగితున్న) వార్తను ప్రస్తావిస్తూ, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల జీతాలు ఆగస్టు నెలలో మాత్రమే చెల్లించకుండా పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని ఈరోజు చెల్లించడం జరిగిందని ప్రభుత్వ సికె ఎం ప్రసూతి ఆసుపత్రి ఆర్.ఎం.ఓ డాక్టర్ మురళి నేడోక ప్రకటనలో తెలిపారు. ఈ విషయంలో, రెసిడెంట్ మెడికల్ ఆఫీసర్ ఇప్పటికే సంబంధిత కాంట్రాక్టర్,పేషెంట్ కేర్, శానిటేషన్,సెక్యూరిటీ సిబ్బందితో సహా జీడీక్స్ సిబ్బందితో ఈ విషయాన్ని చర్చించి కాంట్రాక్టర్ ఆగస్టు, 2025 చెల్లింపులను 24.09.2025 సాయంత్రం ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు చెల్లించడం జరిగిందని ఆయన తెలిపారు. అందువల్ల, పత్రికలలో నివేదించబడిన అసౌకర్యం తాత్కాలికమే, ఆసుపత్రి సేవలు సజావుగా జరుగుతున్నాయని అర్.ఎం.ఓ.ఆ ప్రకటనలో తెలిపారు.

## వరంగల్ పోలీస్ కమిషనరేట్‌లో ఘనంగా బతుకమ్మ సంబరాలు





**వరంగల్ జై భీమ్ క్రైమ్ న్యూస్**

తెలంగాణ సాంప్రదాయ పండుగ బతుకమ్మను వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. పోలీస్ పర్యట మైదానంలో జరిగిన ఈ వేడుకలో కమిషనరేట్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న మహిళా పోలీస్ అధికారులు, పరిపాలన సిబ్బంది మరియు వారి కుటుంబ సభ్యులు భారీగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీతిసింగ్, ఆయన సతీమణి డాక్టర్ దీప్తి, కుమార్తెతో కలిసి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. బతుకమ్మలో మహిళా సిబ్బందితో కలసి ఉత్సాహంగా పాల్గొన్న కమిషనర్ దంపతులు, తోటి సిబ్బందిని ఉత్సాహపరిచారు. ఈ సందర్భంగా ఉత్తమ బతుకమ్మలకు బహుమతులు కమిషనర్ దంపతుల చేతుల మీదుగా ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో డీసీపీ అంకిత్ కుమార్, అడిషనల్ డీసీపీలు రవి సురేష్ కుమార్, శ్రీనివాస్, ఏసీపీలు నాగయ్య, అంతయ్య, సురేంద్ర, ఆర్ఐలు సతీష్, చంద్రశేఖర్, స్పర్శన్ రాజ్, శ్రీధర్ తో పాటు అనేకమంది పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

జై భీమ్ POWER OF PEOPLE


# నేడు విడుదలవుతున్న పవన్ ఓజి



### మిరాయ్ థియేటర్ల ఓజి సందడి

పవన్ కల్యాణ్ హీరోగా దర్శకుడు సుజీత్ తెరకెక్కించిన చిత్రం 'ఓజీ' పై భారీ అంచనాలు నెలకొన్నాయి. పవన్ అభిమానులు ఎంతగానో ఎదురుచూస్తోన్న ఈ సినిమా గురువారం ప్రేక్షకుల ముందుకురానుంది. తాజాగా ఈ చిత్రం కోసం 'మిరాయ్' నిర్మాత విశ్వప్రసాద్ ఒక గొప్ప నిర్ణయం తీసుకున్నారు. సెప్టెంబర్ 12న తేజ సజ్జా నటించిన 'మిరాయ్' ప్రపంచవ్యాప్తంగా విడుదలై మంచి విజయాన్ని సొంతం చేసుకున్న విషయం తెలిసిందే. ఇప్పటికీ ఈ చిత్రం ప్రదర్శితమవుతోన్న థియేటర్స్‌లో హౌస్‌ఫుల్ బోర్డులు కనిపిస్తున్నాయి. తాజాగా ఈ సినిమా నిర్మాత విశ్వప్రసాద్ పవన్‌కల్యాణ్ కోసం గొప్ప నిర్ణయం తీసుకున్నారు. సెప్టెంబర్ 25న 'మిరాయ్' థియేటర్స్ కొన్నింటిలో 'ఓజీ'ని ప్రదర్శించేందుకు అనుమతి ఇచ్చారు. మళ్లీ సెప్టెంబర్ 26 నుంచి యథాతథంగా ఆ థియేటర్స్‌లో 'మిరాయ్'ను ప్రదర్శించనున్నారు. దీంతో విశ్వప్రసాద్ నిర్ణయంపై పవన్ అభిమానులు ప్రశంసలు కురిపిస్తున్నారు. నార్త్ అమెరికాలో ఓజీ సినిమా డిజిటల్ ప్రింట్‌లు ఇంకా అందలేదని, కొన్ని కారణాల వల్ల కెనడాలో ఓజీ సినిమాను ప్రదర్శించడం లేదని ఇటీవల నిర్మాణ సంస్థ పోస్ట్ పెట్టిన విషయం తెలిసిందే. ఇప్పుడు వీటికి లైన్ క్లియరైంది. ప్రింట్‌లు అందినట్లు- డిస్ట్రిబ్యూటర్లు ఎక్స్ వేదికగా తెలిపారు.

# ఓజి కథపై పలు రకాల చర్చలు




పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ మోస్ట్ అవైటెడ్ సినిమా ఓజి ..యంగ్ దర్శకుడు సుజిత్ ఈ సినిమాకు దర్శకత్వం వహించాడు. తమిళ భామ ప్రియాంక మోహన్ హీరోయిన్ గా నటిస్తుండగా బాలీవుడ్ హీరో ఇమ్రాన్ హాష్మీ విలన్ గా నటించాడు. టాలీవుడ్ సెన్సేషన్ తమన్ సంగీతం అందిస్తున్న ఈ సినిమాను డివివి ఎంట్టంల్గ÷న్మెంట్స్ బ్యానర్ పై దానయ్య నిర్మించారు. ఈ సినిమా పూర్తి అవుట్ అండ్ అవుట్ యాక్షన్ సినిమాగా వస్తోంది. ఇక కథ విషయానికి వస్తే ఒకప్పుడు ముంబై మాఫియాను ఏలిన గ్యాంగ్ స్టర్ ఓజి . ముంబై మొత్తాన్ని తన కనుసైగలతో శాసిస్తాడు. కానీ ఒక బలమైన కారణంగా ఉన్నట్టుండి మాఫీయాను వదిలేసి ఎక్కడో దూరంగా బ్రతుకుతుంతాడట. ఓజి వెళ్ళిపోవండం ఇమ్రాన్ హాష్మీ మాఫియను తన గుప్పిట్లో పెట్టుకోవాలని, ఆధిపత్యం చెలాయించాలని చూస్తడట. ఈ క్రమంలో ఓజి ఫ్యామిలీ జోలికి వేల్తాడట. దాంతో అజ్ఞాతం వీడి ఈసారి తన కొడుకుని, ఫామిలీని రక్షించుకోవడం కోసం ముంబై తిరిగివచ్చిన ఓజి చేసే విధ్వంసం మాములుగా ఉండదట. ముంబై తిరిగి వచ్చిన ఓజీకి అలాగే ఓమికిమధ్య జరిగే సంఘర్షణ నెక్స్ట్ లెవల్ లో ఉండబోతుందట. కాస్త అటు- ఇటుగా ఈ సినిమా అజిత్ కుమార్ గుడ్ బ్యాడ్ అగ్లీ ని పోలిఉంటుందని టాలీవుడ్ సర్కిల్స్ లో టాక్ వినిపిస్తోంది. ఈ సినిమాలోని యాక్షన్ ఎపిసోడ్స్ గురించి మాత్రం ఓ రేంజ్ లో చెప్పుకుంటున్నారు.




# సాయిపల్లవికి కలైమామణి పురస్కారం

తమిళనాడు ప్రభుత్వం ప్రతిష్ఠాత్మక కలైమామణి పురస్కారాలను బుధవారం ప్రకటించింది. సాయి పల్లవి, ఎస్‌జే సూర్యలతో పాటు- మరో 90 మందికి ప్రభుత్వం ఈ అవార్డులను ప్రకటించింది. కళారంగంలో ప్రతిభ కనబరుస్తోన్న వారికి ప్రతి ఏడాది ఈ పురస్కారాలను అందిస్తారు. 2021, 2022, 2023 సంవత్సరాలకు గాను ఏడాదికి 30 మందికి చొప్పున బుధవారం 90 మంది కళాకారులకు ప్రభుత్వం కలైమామణి అవార్డులు ప్రకటించింది. 2021 సంవత్సరానికి గాను నటి సాయిపల్లవి, నటుడు, దర్శకుడు ఎస్.జె.సూర్య సహా ఐదుగురు అవార్డును సొంతం చేసుకున్నారు. 2023కు సంగీత దర్శకుడు అనిరుధ్‌తో పాటు- మరో ఆరుగురు కలైమామణి పురస్కారాన్ని అందుకోనున్నారు. జాతీయ పురస్కారాల విభాగంలో ప్రముఖ నేపథ్య గాయకుడు కె.జె.ఏసుదాస్‌కు ఎం.ఎస్.సుబ్బులక్ష్మి పురస్కారాన్ని ప్రకటించారు. అక్టోబరులో ఈ పురస్కారాల ప్రదానోత్సవం జరగనుంది.

# సైయారా మోజులో కొట్టుకుపోయిన తన్వి ది గ్రేట్

### శ్రమ వృధా అయ్యిందంటూ అనుపమ్ ఖేర్ ఆవేదన




ఇటీవల విడుదలై యూత్‌లో మంచి క్రేజ్ సంపాదించుకున్న చిత్రం 'సైయారా' . చిన్న సినిమాగా వచ్చి భారీ విజయాన్ని సొంతం చేసుకుంది. అయితే ఈ విజయం పై ప్రముఖ నటుడు, దర్శకుడు అనుపమ్ ఖేర్ కొంత అసమనంగా ఉన్నారు. కారణం తాను దర్శకత్వం వహించిన 'తన్వి ది గ్రేట్' కూడా అదే రోజు విడుదలైంది, కానీ 'సైయారా' హిట్ కావడంతో..తన సినిమా ఎవరు గుర్తించలేదు..దీంతో 'తన్వి ది గ్రేట్' కోసం నాలుగేళ్లు కష్టపడ్డాను. ఒక సంవత్సరం స్క్రిప్ట్ రాయడానికి, ఇంకో సంవత్సరం సంగీతానికి సమయం కేటాయించాను. కానీ 'సైయారా' తో పాటు- మా సినిమా విడుదల కావడం దురదృష్టం 'తన్వి ది గ్రేట్' డిజాస్టర్‌గా మిగిలిపోయింది. నా వెంట ఉన్న 200 మందికి పైగా టీమ్ సభ్యుల కష్టం వృధా అయిందని అనుపమ్ చెప్పారు. అదే సందర్భంలో ఆయన సినిమా ఎదుర్కొన్న ఇబ్బందులు గురించి కూడా ప్రస్తావించారు.. విడుదలకు ముందే ఆర్థిక సమస్యలు ఎదుర్కొన్నాం. భారీ బడ్జెట్ కావడంతో ఖర్చుల కోసం స్నేహితుల సహాయం తీసుకున్నా. ఈ చిత్రాన్ని కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్లో ప్రదర్శించాం, రాష్ట్రపతికి కూడా చూపించాం. అందరూ ప్రశంసించారు కానీ, ప్రేక్షకులు మాత్రం గుర్తించలేదు.. ఒకటి మాత్రం అర్థం అయింది. ప్రపంచం ఒక ప్రేమకథను చూడాలనుకుంది. అందుకే 'సైయారా' విజయాన్ని సొంతం చేసుకుంది. ఇండస్ట్రీలో పరిస్థితులు ఇలాగే ఉంటాయి. రెండు సినిమాలు ఒకేసారి విడుదలైతే, విజయం సాధించిన చిత్రం కోసం.. ఇంకో సినిమా 400 థియేటర్లలో రిలీజ్ అయిన కూడా పట్టించుకోరని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

HEAD OFFICE FLAT NO 101 2ND FLOOR SADGURU APTS BEHIND BAZAR THARANKA SEC BAD 500017,
HYDERABAD TELANGANA STATE OFFICE
PHONE NAMBER 9603437744, 7729045143,9441015254,7893948284 EMAIL : JAIBHEEMTVINDIA@GMAIL. COM, WEBSITE: WWW.JAIBHEEM,TV.COM